@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
బుధవారం
30 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :88
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

# అధికారంలో లేకున్నా తగ్గని జోరు

- బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు
- ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు పెరిగిన విరాళాలు
- 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ. 16.4 కోట్లుగా నమోదు
- గత ఏడాదితో పోలిస్తే పెరిగిన పార్టీ ఫండ్స్
- ఈసీకి సమర్పించిన నివేదికలో వెల్లడించిన బీఆర్ఎస్
- రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారిన పరిణామం




హైదరాబాద్

తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ. 16.4 కోట్ల విరాళాలు - మిగతా 11లో



## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- జెన్‌జీ గళం విప్పాలి: రాహుల్
- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు

# ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్‌గా ఖైరతాబాద్

- సర్' తర్వాత జరిగే తొలి ఎన్నిక!
- ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్
- ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఈ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనున్నాయి.
- గెలుపు కోసం వ్యూహాలు




హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఖైరతాబాద్ ఉప ఎన్నికను సెమీఫైనల్‌గా భావిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు, తమ రాజకీయ చతురతను తేల్చుకోవడానికి సిద్ధం అవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ గెలిచిన కాంగ్రెస్, ఖైరతాబాద్‌లోనూ విజయం సాధించి హైదరాబాద్ నగరంలో పట్టును నిరూపించుకోవాలన్న వ్యూహంతో ఉంది. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్‌ను గెలుచుకున్న బీఆర్ఎస్ తిరిగి ఈ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాలకు బలంగా ఓ సంకేతాన్ని పంపాలని భావిస్తోంది. తెలంగాణలో అధికారం సాధించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్న బీజేపీ ఉప ఎన్నికలో గెలిచి కేడర్‌ను ఉత్సాహపరచాలని ప్రయత్నాలు చేస్తోంది. - మిగతా 11లో

## దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు




- ఆరుగురు అరెస్ట్- కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

# సిరిసిల్లలో రేవంత్ అసలు టార్గెట్ ఇదేనా?

- కేటీఆర్ కోటనే ఎందుకు ఎంచుకున్నారు?
- సిరిసిల్ల స్థానంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు
- సుమారు రూ. 1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు రగుడు బైపాస్ వద్ద భారీ బహిరంగ సభను కాంగ్రెస్ ప్లాన్
- కేటీఆర్ గడపలోనే ఆయన వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా రాజకీయంగా మానసిక ఆధిపత్యం సాధించాలనేది కాంగ్రెస్ ప్రధాన వ్యూహం



హైదరాబాద్

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం బీఆర్ఎస్ కీలక నాయకుల సొంత నియోజకవర్గాల చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరుసగా నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్ల స్థానంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. సుమారు రూ. 1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు రగుడు బైపాస్ వద్ద భారీ బహిరంగ సభను కాంగ్రెస్ ప్లాన్ చేసింది. పదేళ్ల పాలనలో కేటీఆర్ సిరిసిల్లను ఆదర్శంగా తీర్చిదిద్దామని చెప్పుకుంటుంటే, నాలుగుసార్లు గెలిపించిన ప్రజలకు సరైన అభివృద్ధి చేయలేదు అని రేవంత్ ప్రభుత్వం కౌంటర్ ఇస్తోంది. - మిగతా 11లో

# వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

- భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయి
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది
- దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది
- బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోంది



న్యూఢిల్లీ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత–ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, - మిగతా 11లో



## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ

- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ
- సెప్టెంబర్ 26–అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు
- ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఏఫ్-35 యుద్ధ విమానాలు అరంగేట్రం
- భారత్‌లోని అమెరికా ఎంబసీ పోస్ట్




## భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

- సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని వెల్లడి
- న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్




# మోదీ రాజీనామా చేయాలి

- సీఈసీని వెంటనే తొలగించాలి: కాంగ్రెస్ డిమాండ్
- ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని సీడబ్ల్యూసీ డిమాండ్
- తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరిన కాంగ్రెస్
- దేశవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని ప్రకటన

# సంపాదకీయం

## తెరపైకి సూట్ కేసు పార్టీలు

ఇప్పటి వరకు సూట్ కేసు కంపెనీలనే చూశాము... ఇప్పుడు సూట్ కేసు పార్టీలు కూడా వచ్చేవాయి..కాగితాలకే పరిమితమైన కొన్ని పార్టీలకు విరాళాల రూపంలో వందల కోట్ల నిధులు అందుతున్న విషయం మూడు వారాల కిందట వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సీఐడీ క్రైమ్ పోలీసులు తాజాగా ఇటువంటి పార్టీలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గుజరాత్‌లోని ఆరు చిన్న పార్టీలు 2023-24లో 1700 కోట్ల రూపాయల విరాళాలు అందుకున్నట్టు పరిశోధనలో తేలింది. ఈ మొత్తం బీజేపీ మినహా అన్ని జాతీయ పార్టీల మొత్తం ఆదాయానికి కంటే ఎక్కువ.భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని 173 సెక్షన్ ప్రకారం ఈ రాజకీయ పార్టీలపై కేసులు నమోదు చేశారు.ఆదాయపు పన్ను శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఆరు పార్టీల్లో కనీసం మూడింటిపై పోలీసు కేసులు నమోదు అయ్యాయి.భారతీయ నేషనల్ జనతా దళ్, గరీబ్ కల్యాణ్ పార్టీ, స్వతంత్ర అభివ్యక్తి పార్టీలపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. స్థానిక గుజరాతీ వార్తా పత్రికల ప్రకారం సత్యవాది రక్షక్ పార్టీ అనే నాల్గో పార్టీపై కూడా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయ్యింది. అయితే దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ వద్ద లేకపోవడంతో నిర్ధరించలేకపోతోంది.'ఈ కేసులో రెండు పార్టీలు అహ్మదాబాద్‌కు చెందినవికాగా, మరొకటి గాంధీనగర్‌కు చెందింది' అని గాంధీనగర్ సీఐడీ క్రైమ్ విభాగం అధికారి ఒకరు చెప్పారు.ఈ కేసులో అరెస్టులు ఏమైనా జరిగాయా అని అడగగా, ' ఇప్పటి వరకు ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు, దర్యాప్తు కొనసాగుతోంది' అని చెప్పారు. గాంధీనగర్ కేంద్రంగా నడుస్తున్న భారతీయ నేషనల్ జనతా దళ్, దానితో సంబంధం ఉన్న నలుగురిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసింది.ఈ పార్టీ 2019-20 నుంచి 2024-26 వరకు 1,143 కోట్ల నిధులు అక్రమ పద్ధతిలో స్వీకరించిందని, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అభియోగాలు మోపారు."నిందితులంతా కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి వాటినే అసలైన పత్రాలుగా పేర్కొంటూ తప్పుడు విరాళాల నివేదికలను(ఫారం 24ఏ) ఎన్నికల సంఘానికి సమర్పించారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్లరూపాయల నష్టం వాటిల్లిందని" ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు."ఈ కేసులో నిందితులు కుట్రపూరితంగా బోగస్ విరాళాలు చూపించి మోసానికి పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో తేలింది. పన్నులు ఎగవేసే లక్ష్యంతో కమిషన్ ఏజెంట్ల ద్వారా నిధులు సేకరించి ఆర్టీజీఎస్ బ్యాంకింగ్ ఛానల్ ద్వారా ఐదు బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది""విరాళ దాతలకు నకిలీ డొనేషన్ స్లిప్స్, డబ్బులు డిపాజిట్ చేసినట్టు నకిలీ రసీదులు నిందితులు అందజేసేవారు. దీంతో ఆ దాతలకు ఆదాయపు పన్ను చట్టంలోని 80జీజీబీ, 80జీజీసీ కింద తప్పుడు మార్గంలో వంద శాతం పన్ను మినహాయింపును పొందే అవకాశం లభించేది" అని పోలీసులు తెలిపారు.బీఎన్‌జేడీ జాతీయ అధ్యక్షుడు గజేరాతో పరిశోధనలో భాగంగా మాట్లాడినప్పుడు తాము ఏ తప్పు చేయడం లేదని చెప్పారు.'పార్టీ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవడానికి లేదు. డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎటు వెళ్తున్నాయో ఆదాయపు పన్ను శాఖకు తెలుస్తుంది' అని పేర్కొన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీ 2023-2025 మధ్య 519 కోట్ల రూపాయల మోసానికి పాల్పడినట్టు పై ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి, అవే అసలైనవిగా భారత ఎన్నికల సంఘానికి నివేదికలను సమర్పించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 150 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఆ పార్టీకి వచ్చిన మొత్తం నిధుల్లో ఇది 30 శాతానికి సమానం. దీంతో ఆ పార్టీపై, ఆపార్టీతో కలిసి పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసం, విశ్వాస ఘాతుకానికి పాల్పడిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అహ్మదాబాద్‌లోని నరోదా ప్రాంతంలో మహవీర్ నగర్ కల్యాణ్ మిల్‌కు ఎదురుగా ఉన్న షాప్ నెంబర్ 2లో స్వతంత్ర అభివ్యక్తి పార్టీ కార్యాలయం ఉంది.స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి చెందిన పన్ను సలహాదారుడు మెహుల్ కుమార్ మహేష్ కుమార్ ఖాత్రీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్ర పర్షోత్తం తివారీ, చార్టర్డ్ అకౌంటెంట్ మయూర్ సింగ్ రాథోడ్‌తోపాటు ఇతర కార్యనిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.విరాళాలు తిరిగి ఇచ్చినట్టు చెప్పుకుంటున్న మెహుల్‌కుమార్ మహేష్‌కుమార్ ఖాత్రి మొబైల్ ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లో విరాళాలు ఇచ్చిన రాజకీయ నాయకుల పేర్లు లభించినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ జాబితాలో స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి లభించిన నకిలీ విరాళాల వివరాలు ఉన్నాయి.ప్రాథమిక దర్యాప్తులో నిందితుల నుంచి తీసుకున్న వాంగ్మూలాల ద్వారా అతిపెద్ద, వ్యవస్థాగత రాజకీయ విరాళాల కుంభకోణం బయటపడింది" అని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.ఈ స్వతంత్ర అభివ్యక్తి పార్టీ దేశంలోని వివిధ పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్కు లేదా బ్యాంకింగ్ బదిలీ ద్వారా రాజకీయ విరాళాలను స్వీకరించింది. ఈ విరాళాల ఆధారంగా సెక్షన్ 80 జీజీబీ ప్రకారం చాలా మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో పన్ను మినహాయింపు పొందారు. 8 నుంచి 9 శాతం కమిషన్‌గా తీసుకున్న తర్వాత మిగతా సొమ్మును క్యాష్ రూపంలో విరాళం ఇచ్చిన వారికి అందజేస్తారు." అని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని, కేవలం కమిషన్ల కోసం, తప్పుడు లెక్కల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు స్వతంత్ర అభివ్యక్తి పార్టీ అధ్యక్షుడు సురేంద్ర తివారీ వాంగ్మూలం ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.సురేంద్ర తివారీ నేతృత్వంలోని పార్టీ 2023-24లో 219 కోట్ల రూపాయలను విరాళాల రూపంలో స్వీకరించారు. పార్టీకి వచ్చిన విరాళాల గురించి తనకు తెలియదని, సీఏ, మయూర్ సింగ్ తనను తప్పుదారి పట్టించారని సురేంద్ర తివారీ చెప్పారు.ఈ ఆరోపణలను మయూర్ సింగ్ ఖండించారు. తాను ఏ పార్టీనీ నడపడం లేదని, వివిధ పార్టీలకు ఎన్నికల సంఘం వద్ద ట్యాక్స్ ఫైలింగ్ మాత్రమే చేస్తున్నట్టు చెప్పారు. అందులో న్యూ ఇండియన్ యూనైటెడ్ పార్టీ కూడా ఉందని పేర్కొన్నారు.'అంతా ఒకేరకమైన మనుషులే, మీకు అర్థమవుతోంది కదా, ఇక్కడ పార్టీలు ఇళ్లలోనే నడుస్తాయి'అని ఆయన అన్నారు.స్వతంత్ర అభివ్యక్తి పార్టీసహా సురేంద్ర తివారీ, మయూర్ సింగ్, మెహుల్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది.గరీబ్ కల్యాణ్ పార్టీ, అందులో పని చేస్తున్న 8 మందిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు పెట్టింది. ఈ పార్టీ అహ్మదాబాద్‌లోని నానా చిలోదా ప్రాంతం ఉన్న శ్రీనాథ్ షాపింగ్ సెంటర్ ఏ-203లో నడుస్తోంది.ఈ పార్టీ 2022- 2026 మధ్య 206 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నిధులు స్వీకరించి అక్రమాలకు పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.దీని వల్ల కూడా ప్రభుత్వ ఖజానాకు 62 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నష్టం వాటిల్లింది. ఇది ఆ పార్టీ స్వీకరించిన మొత్తం నిధుల్లో 30 శాతం. దీంతో ఆ పార్టీ, ఆ పార్టీలో పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసానికి పాల్పడారనే కేసు నమోదు అయ్యింది.గరీబ్ కల్యాణ్ పార్టీ అక్రమ విరాళాలు స్వీకరించించినట్టు సేకరించిన గణాంక సమాచారం ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఆ పార్టీ కార్యాలయంలో తనిఖీలు చేసింది. దీని ఆధారంగా లభించిన ఆధారాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు."ప్రాథమిక దర్యాప్తు, నిందితులు వాంగ్మూలాల ఆధారంగా ఇది భారీ, వ్యవస్థీకృతమైన నకిలీ విరాళాల కుంభకోణమని చెప్పవచ్చు. ఈ కుంభకోణంలో భాగంగా దేశంలోనే అధిక పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్స్, బ్యాంక్ ఛానల్స్ ద్వారా రాజకీయ విరాళాలు స్వీకరించారు.ఈ విరాళాల ఆధారంగా పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80జీజీబీ ప్రకారం అక్రమమార్గంలో పన్ను మినహాయింపులు పొందారు.ఆ తర్వాత, ఆ నిధులు దశలవారీగా రెండు నకిలీ కంపెనీలకు (మెస్సర్స్ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్, మెస్సర్స్ జలరామ్ ఎంటర్‌ప్రైజెస్) బదిలీ అయ్యాయి. చివరిగా ఆ నిధుల నుంచి 5 నుంచి 7 కమిషన్ మినహాయించుకున్నారు. మిగతా సొమ్మును దాతలకు క్యాష్ రూపంలో ఇచ్చేశారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యకలాపాలు లేకపోయినా కేవలం నకిలీ ఎంట్రీలు, కమిషన్ల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నీరజ్ క్షత్రియ, కోశాధికారి ధీరజ్ క్షత్రియ అంగీకరించారని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు."దేశవ్యాప్తంగా వివిధ పన్ను చెల్లింపుదారుల నుంచి చెక్స్ లేదా ఆర్టీజీఎస్ ద్వారా విరాళాలు వచ్చాయి. దీని కోసం వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. వీటి ఆధారంగా పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో 100 శాతం మినహాయింపును క్లెయిమ్ చేసుకోగలిగారు. ఇది పన్ను ఎగువేతకు వీలు కలిగింది.గరీబ్ కల్యాణ్ పార్టీ చెల్లుబాటు అయ్యే వోచర్లు, బిల్లులు, ఖాతాలు నిర్వహించడం లేదని విచారణలో తేలింది" అని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.ఈ పార్టీ 2023-24 మధ్య 138 కోట్ల విలువైన విరాళాలు స్వీకరించింది. ఇప్పుడు నీరజ్ కుమార్, ఆయన సోదరుడు ధీరజ్ కుమార్ సహా ఆరుగురిపై కేసు నమోదు అయ్యింది.

# అతి వివాదాస్పద స్పీకర్లు ఎవరు?

భారతదేశ పార్లమెంటరీ చరిత్రలో వివాదాస్పదులు, అతి వివాదాస్పదులు అయిన చట్టసభల స్పీకర్లు ఎవరు? వారు ఎందరుంటారు? దిగువ సభల వారిని స్పీకర్లు అని, ఎగువ సభల వారిని చైర్మన్లు అంటారు. పార్లమెంటు ఉభయ సభల నుంచి మొదలుకొని దేశవ్యాప్తంగా గల ఉభయ సభల వరకు గల వారు ఈ 80 ఏండ్లలో వందల మంది ఉంటారు. వీరుగాక, సభాపతులు లేని సమయాల్లో తాత్కాలికంగా అధ్యక్షత వహించే ప్యానెల్ సభ్యులుంటారు. వారిని కూడా కలిపితే అనేక వేలవుతారు. సంఖ్య ఎంతైనప్పటికీ ప్రతి ఒక్కరి బాధ్యతా సభా వ్యవహారాలు అన్నింటినీ నియమ నిబంధనల ప్రకారం, నిష్పక్షపాతంగా నిర్వహించటం. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యుల హక్కులను కాపాడటం. వీరందరిలో అట్లా నడుచుకున్నవారు ఎందరుంటారు? ఆ స్థానానికి అప్రతిష్టను తెచ్చినవారు ఎందరుంటారు? ఈ ప్రశ్నల ప్రకారం ప్యానెల్ సభ్యులను వదలివేసినా తక్కినవారి విషయమేమిటి? స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, సభాపతుల గురించి పేరు పేరునా జరిగిన అధ్యయనాలు ఏవీ ఉన్నట్టు లేవు. ఆ పని జరగటం ఎంతైనా ఉపయోగపడుతుంది. అయితే పేర్లవారీగా అధ్యయనాలు లేకపోయినా స్థూలంగా ఎవరేమిటన్న వ్యాఖ్యానాలు సమకాలీనంగా వెలువడుతూనే ఉన్నాయి. ఉదాహరణకు మొదటి స్పీకర్ జీవీ మావ్లంకర్ (1952-56) నుంచి మొదలుకొని ఎం.ఏ అయ్యంగార్ (1956-62), సర్దార్ హుకుమ్‌సింగ్ (1962-67), నీలం సంజీవరెడ్డి (1967-69, 1977) వరకు బాగా చెప్పుకొంటారు. తర్వాత నుంచి మొదలైన వివాదాలు నేటికీ కొనసాగుతున్నాయి.

ఈ నలుగురిలోనూ సంజీవరెడ్డికి ఒక ప్రత్యేకత ఉన్నది. స్పీకర్‌గా పోటీ చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అట్లా చేసిన మొదటి నాయకుడు ఆయన. స్పీకర్‌గా తటస్థంగా పని చేయాలంటే రాజీనామా అవసరమన్నారు. మొదటి స్పీకర్ మావ్లంకర్ పూర్తి నిష్పక్షపాతే. కానీ రాజీనామా చేయలేదు. అందుకు తను చెప్పిన కారణం, తిరిగి పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ తనకు టికెట్ ఇస్తుందనే నమ్మకం లేదన్నది. మాజీ స్పీకర్లపై ఏ పార్టీ కూడా పోటీ పెట్టని బ్రిటిష్ సంప్రదాయాన్ని ఇక్కడ అమలుకు తేవాలని ఆయన సూచించారు గానీ అందుకు ప్రతిపక్షాలు ఒప్పుకోకపోవచ్చునంటూ అప్పటి ప్రధాని నెహ్రూ నిరాకరించారు. అదే సమయంలో విశేషమేమంటే, ఒకవేళ మావ్లంకర్ రాజీనామా చేసినట్టయితే మరుసటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయనకు టికెట్ ఇవ్వగలదనే హామీని మాత్రం ఇచ్చినట్టులేదు. ఇది ఇంతగా రాయటం ఎందుకంటే, స్పీకర్లూ వారి పార్టీల మధ్య సంబంధం చర్చ ఆ విధంగా మొదటి లోక్‌సభ నుంచే కొనసాగుతూ వస్తున్నది. బ్రిటిష్ రాజ్యాంగం నుంచి, పార్లమెంటరీ సంప్రదాయాల నుంచి అనేకం అనుసరించిన మన పెద్దలు ఎందువల్లనో గానీ ఈ ఉత్తమమైన పద్ధతిని మాత్రం పక్కకుపెట్టారు. ఈ లోపం క్రమక్రమంగా, ముఖ్యంగా నెహ్రూ తర్వాత కాలం నుంచి అనేక అనర్థాలకు దారితీసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్పీకర్ నాదెండ్ల మనోహర్ అయితే ప్రతిరోజూ కాంగ్రెస్ కండువాతో సభాపతి స్థానాన్ని అలంకరిస్తూ అందులో తప్పేమీ లేదని వాదించారు. ఆ పని దేశంలో మరెవరూ చేసినట్టులేరు.

అధికార పార్టీలు తమ సంఖ్యాబలం వల్ల ఎన్నిక చేసిన స్పీకర్లను ఎన్నెన్ని విధాలుగా ఒక ఆయుధంగా మార్చుకుని ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా దుర్వినియోగపరుస్తున్నాయో లోక్‌సభ నుంచి మొదలుకొని వివిధ రాష్ట్రాల అసెంబ్లీల వరకు చూస్తూనే వస్తున్నాము. లోక్‌సభలో ఈ ధోరణి మితిమీరటం బలరాం జాఖడ్, శివరాజ్ పాటిల్‌తో మొదలైంది. స్పీకర్లను అధికారపక్షాలు దుర్వినియోగపరచటం వేర్వేరు రూపాల్లో కనిపిస్తూ వస్తున్నది. రోజువారీ సభాకార్యక్రమాల్లో ప్రతిపక్షాలకు తగిన సమయం ఇవ్వకపోవటం, వారి



ప్రసంగాలు ప్రధానమంత్రికి లేదా ముఖ్యమంత్రికి, లేదా ప్రభుత్వానికి ఇబ్బందికరమనిపించినప్పుడు మైక్ కట్ చేయటం, వారి చర్చా తీర్మానాలను నిర్హేతుకంగా తోసిపుచ్చటం, ప్రశ్నలకు మంత్రులు తగిన సమాధానాలు ఇవ్వకున్నా వారిని కాపాడటం, పాయింట్ ఆఫ్ ఆర్డర్లను నిరాకరించటం, ప్రతిపక్షాలపై విరుచుకుపడి మాట్లాడనివ్వని అధికారపక్షాన్ని నియంత్రించకపోవటం, ప్రతిపక్ష సభ్యులను కాపాడకపోవటం వంటి దుర్వినియోగాలు సర్వసాధారణంగా మారాయి. మన ప్రజాస్వామ్య వ్యవస్థ పతనానికి ఇదికూడా ఒక సూచిక అయింది. స్పీకర్లు ఇంతకుమించిన ఆయుధా లుగా మారుతున్నది ప్రతిపక్షాల నుంచి ఫిరాయింపులు, అధికారపక్షంలో చేరటాలు, ఆ ప్రక్రియలకు గుర్తింపునివ్వటం వంటి సందర్భాల్లో. ఈ జాడ్యం లోక్‌సభ నుంచి అసెంబ్లీల వరకు కనిపిస్తున్నది. సభా ప్రాంగణం, సభ అంతర్భాగం, వాటిలో జరిగే కార్యక్రమాలు, వ్యవహారాలు సభాపతి ఆధీనంలోకి వస్తాయని వాటికి సంబంధించి ఆయన నిర్ణయా లను కోర్టులు సైతం ప్రశ్నించజాలవనే సంప్రదాయాన్ని, నిబంధనలను అనువుగా చేసుకుంటూ ఈ దుర్వినియోగాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. కోర్టు ఉత్తర్వులను కొందరు స్పీకర్లు బాహాటంగా ధిక్కరించిన సందర్భాలను కూడా చూశాము. కోర్టులు సర్వసాధారణంగా, చట్ట సభలు, ఎన్నికల కమిషన్ వంటివి రాజ్యాంగ వ్యవస్థలు అయినందున వాటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవు. స్పీకర్లను దుర్వినియోగపరిచే అధికారపక్షాలకు, స్వయంగా స్పీకర్లకు కూడా ఒక్కోసారి ఇది అనువుగా మారుతున్నది. దానితో, ఉన్న నిబంధనలకు ఇష్టారీతిన నిర్వచనాలు చెప్పటం, లేని నిర్వచనాలు ఇవ్వటం కూడా జరుగుతున్నది. అటువంటి నిర్వచనాలను కోర్టులు స్పష్టమైన రీతిలో తోసిపుచ్చి, పార్టీ ఫిరాయింపులను చెల్లనివిగా ప్రకటించటం ఇటీవల తెలంగాణ సహా కొన్ని అసెంబ్లీల విషయంలో చేయటాన్ని చూశాము. అనగా స్పీకర్ల సృజనాత్మక నిర్వచనాలు రాజ్యాంగ విధివిధానాలకు, చట్ట నియమాలకు విరుద్ధమైనవన్నమాట.

సమస్య ఏందంటే దేశంలో ఇటువంటి ధోరణులు, దుర్వినియోగాలు పెరుగుతున్నాయి. వ్యవస్థలు, రాజకీయ నీతినియమాల క్షీణత వల్ల మొదలైన ఆయా రామ్.. గయా రామ్ సంస్కృతిని స్వయంగా కాంగ్రెస్ పార్టీయే ఆరంభించినా, దానిని అరికట్టేందుకు ప్రయత్నించిన ఖ్యాతి కూడా ఒక కాంగ్రెస్ ప్రధాని (రాజీవ్‌గాంధీ)కే చెందుతుంది. తిరిగి దానిని ధ్వంసం చేస్తున్నది, అందుకు సృజనాత్మక నిర్వచనాలు ఇస్తున్నది, స్పీకర్లతో ఇప్పిస్తున్నది సైతం అదే పార్టీ. అదే సంస్కృతి అన్ని పార్టీలకు పాకింది. ఫిరాయింపులు, చీలికలు, గుర్తింపులు, ప్రభుత్వాల ఏర్పా ట్లు, బలనిరూపణలకు సంబంధించి ఎస్.ఆర్ బొమ్మై కేసు ఒక ప్రముఖమైన ఉదాహరణ. తర్వాత ఎన్టీఆర్ సందర్భం. విషాదం ఏందంటే నిబంధనలు, నీతులు, తీర్పులు ఏవైనా, చట్టాలను తామే చేసినా, అన్నింటిని వమ్ము చేయటానికి స్పీకర్లు సాధనాలుగా ఉపయోగపడుతున్నారు. అధికారం కోసం నిబంధనలను బలి ఇవ్వగల అధికారం వారి చేతిలో ఉన్నది గనుక. పుణ్యం పురుషార్థమన్నట్టు తామూ ఏవో లాభాలను ఆశిస్తారు గనుక. ఈ పరిస్థితులను, పరిణామాలను గమనించినప్పుడు స్పీకర్ల గురించి చర్చించటం, ఏదైనా ఆశించటం కూడా అర్థరహితమైనదేమో. అది ఒక విధంగా గొంగట్లో కూర్చుని తింటూ వెంట్రుకలు ఏరటం వంటిది. అందువల్ల వివాదాస్పద స్పీకర్లు, అతి వివాదాస్పద స్పీకర్లు అంటూ అధ్యయనాలు చేయటం అకడమిక్ థీసిస్‌ల కోసం ఉపయోగపడటం తప్ప ఆచరణాత్మకమైన ఉపయోగం ఏమీ ఉండదు. దేశరాజకీయాలు, అధికార రాజకీయాలు శీఘ్రగతిన పతనమవుతున్నప్పుడు, ఎవరైనా నియమబద్ధుడైన స్పీకర్ ఎప్పుడైనా, ఎక్కడైనా ఆవిష్కృతుడు అయితే తన గురించి అందరూ తమంతట తామే చెప్పుకొంటారు. అటువంటి మావ్లంకర్‌లను, సంజీవరెడ్డిలను ఆ పార్టీ స్పీకర్లుగా ఎంపిక చేసుకుంటాయా అన్నది వేరే ప్రశ్న.

దీనంతటిని ఆవరించి ఉన్న విస్తృత సమస్యలు కొన్ని ఉన్నాయి. అధికారంలో ఉన్నవారు తమ ప్రయోజనాల కోసం స్పీకర్ స్థానం సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను, చట్టాలను బలహీనపరుస్తున్నారు. చట్ట సభలు, న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, స్పీకర్ వ్యవస్థ మొదలైనవన్నీ అందులోకి వస్తాయి. ఈ ధోరణి ఇందిరాగాంధీతో మొదలైంది, అధికారపక్ష పరిరక్షణ కోసం. స్పీకర్ల దుర్వినియోగం గానీ, స్పీకర్లు అధికారపక్షాలకు ఉపయోగపడటం గానీ తక్కిన పరిణామాలతో సంబంధం లేకుండా జరుగుతున్నవి కావు. అన్నీ పరస్పరం సంబంధం గలవి. దీనంతటికీ మూలాలు మన పార్టీలూ, ప్రభుత్వాలూ ప్రజల మేలును, అభివృద్ధిని విస్మరించి తమ అధికారానికి, సంపాదనలకు ప్రాధాన్యతని వ్వటంలో ఉన్నాయి. ఈ ధోరణి అవినీతికి దారితీయగా, అది నిరాఘాటంగా సాగటం కోసం వివిధ వ్యవస్థలను దుర్వినియోగపరుస్తున్నారు. ఇదే క్రమంలో స్పీకర్లు కూడా పావులవుతున్నారు.. జ్ఞానేశ్‌కుమార్ వంటి ఎన్నికల కమిషనర్లవలెనే. ఈ దోషం ప్రధానంగా కాంగ్రె స్, బీజేపీ అనబడే జాతీయ పార్టీలదే. వారు పాలనా వైఫల్యాలతో ప్రజాదరణ కోల్పోయి, అధికార పరిరక్షణ కోసం ఇలాంటి వక్రమార్గాలను అనుసరిస్తున్నారు. అది అసలు రహస్యం.

# పుస్తకం 'ఉత్త' భూషణం

'తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్' అంటూ సరస్వతీ ప్రార్థనతో ఒక చాటుపద్యం ప్రారంభమవుతుంది. 'నువ్వు నా మనసులో నిలిచి, మంచి, అందమైన మాటల్ని ధారగా ఇష్టంగా నాతో పలికించ'మని ఆ పద్యకవి ఆమెను ప్రార్థిస్తాడు. 'జగత్తునే మోహపెట్టేదిగా, విప్పారిన కన్నులూ, పూర్ణచంద్రునివంటి ముఖమూ కలిగినదిగా' ఆమెను సంబోధిస్తాడు. మరో కోణంలో ఈ పద్యం పుస్తకమెలా ఉండాలో చెబుతోంది-- అది వాగ్ధారతోనే కాక, ఆ వాక్కులు మంచివిగానూ, అందంగానూ ఉండాలంటోంది. సరస్వతికి ఉపయోగించిన విశేషణాలను పుస్తకానికి కూడా అన్వయిస్తే, అది పాఠకజగత్తును మోహపెట్టేలా, వారి చూపుల్ని విశాలపరిచేలా, పూర్ణచంద్రుడిలా ఆహ్లాదం గొలిపేలా ఉండాలి. పుస్తకమెలా ఉండాలో చెప్పడమంటే, ఎలా ఉండకూడదో చెప్పడమే. పుస్తకాన్ని దేవతతో ముడిపెట్టడమంటేనే, దానికి పవిత్రతను ఆపాదించడం!

అందం, ఆహ్లాదం, పవిత్రతా వగైరాలనలా ఉంచితే, పుస్తకంపట్ల కనీసమైన భక్తి శ్రద్ధలను, బాధ్యతను చాటుకుంటున్నామా? తొలినాటి వాగ్రూపదశ దాటి, లేఖనంతో మొదలైన తాళపత్రాలు, భూర్జపత్రాలదశలోకీ కాగితం దశలోకీ అడుగుపెట్టి అక్కడి నుంచి తాజాగా ఆడియో పుస్తకాల రూపంలో మరోసారి వాగ్రూపానికి చేరుకున్న ఇన్ని వందల, వేల సంవత్సరాల వ్యవధిలో కూడా పుస్తకరచననూ, ప్రచురణనూ ఉన్నత ప్రమాణాలు కలిగిన ఒక వ్యవస్థగా మనం పూర్తిగా అభివృద్ధి చేసుకోగలిగామా? సినిమా వంటి నిన్నమొన్నటి జనమాధ్యమాలతో పోటీపడే స్థాయిలో పుస్తకాన్ని జనసామాన్యంలోకి తీసుకెళ్ళగలిగామా? కవులు, రచయితలకిచ్చే గుర్తింపును-- నటులకు, నాయకులకు ఇచ్చే గుర్తింపులో సగానికైనా పెంచగలిగామా? ఇప్పుడు మరింత ఎక్కువమందికి అందు బాటులోకి వచ్చిన పుస్తకం ద్వారా జ్ఞాన, విజ్ఞాన, సారస్వతవ్యాప్తిలో మరింత పురోగ మనాన్ని సాధించే బదులు తిరోగమనాన్ని చిత్తగించిన దాఖలాల



సంగతేమిటి?!

సరస్వతిలానే ప్రకృతి కూడా తల్లే. ఆ తల్లి జీవపరిణామ క్రమంలో మనిషికి మెదడు నిచ్చింది; ఆ మెదడు జ్ఞాన, విజ్ఞాన, సారస్వతావిష్కారాల వైపు మనిషిని నడిపించింది; మెదడుకు సమాంతరంగా ప్రకృతి ప్రసాదించిన మాట ఆ జ్ఞాన, విజ్ఞానాదులను తోటి మనిషితో పంచుకునే సౌలభ్యమిచ్చింది. అప్పటినుంచీ జ్ఞాన, విజ్ఞానవ్యాప్తిలో మనిషి మడమ తిప్పింది లేదు. వాక్కునే జ్ఞానవాహిక చేసుకుని మాటలల్లి, వాటికి ఆటపాటలు జోడించి జనంలోకి తీసుకెళ్ళి భావి కావ్యేతిహాసాలకు బీజావాపం చేసిన చరిత్ర మనిషిది. ఆదికవి నన్నయ భట్టు తన ఆంధ్రమహాభారత కృతిభర్త రాజరాజనరేంద్రుని ఆస్థానాన్ని వర్ణిస్తూ-- అపార శబ్దశాస్త్రపారగులైన వైయాకరణులు, భారతరామాయణాద్యనేక పురాణ ప్రవీణులైన పౌరాణికులు, నవార్థవచనరచనా విశారదులైన మహాకవులు, సమస్తశాస్త్ర సాగర గరీయ ప్రతిభులైన తార్కికులు మొదలైన విద్వజ్జనాలు ఆయనను పరివేష్టించి ఉన్నారంటాడు. శ్రీనాథ మహాకవి విజయనగరంలో ప్రౌఢదేవరాయల ఆస్థాన పండితు డైన గౌడడిండిమ భట్టును శాస్త్రవాదంలో ఓడించి అతని కంచుఢక్కను పగులగొట్టించడం మరో ప్రసిద్ధ ఉదాహరణ.

ఏ జ్ఞానరంగంలోనైనా అపశబ్దాలు, అపరిణతులు, అతర్కాలు, కుతర్కాలు చోటు చేసుకోకుండా ఆనాటి గురువులతోపాటు, పండితపరిషత్తులు అంకుశంలా పనిచేస్తూ జ్ఞానస్వచ్ఛతను పరిరక్షించడానికి ప్రయత్నించాయి. ఇప్పటి పుస్తక ప్రచురణ భాషలో చెప్పాలంటే 'పరిష్కర్త' పాత్రను నిర్వహించాయి. అటువంటిది, కాగితమూ, అచ్చుయంత్రమూ అందుబాటులోకి రావడంతో పుస్తకరూపం ధరించిన జ్ఞానం పండిత పరిషత్తు లనూ, రాజాస్థానాలను దాటి వందల సంవత్సరాల క్రితమే ప్రజాస్థానంలోకి అడుగు పెట్టినా, మనదేశంలో ఇప్పటికీ పుస్తకప్రచురణ ఉన్నత ప్రమాణాలు కలిగిన వ్యవస్థగా అభివృద్ధి చెందకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పుస్తకమూ, పుస్తక రచనా ప్రజాస్వామికమవుతూ అన్ని వర్గాలకూ అందుబాటులోకి రావడం శుభపరిణామ మను కుంటే; 'పరిష్కర్త' రూపంలో అంకుశం లోపించి నాణ్యత అడుగంటడాన్ని ఎలా చూడాలి? దాంతో పుస్తకాలు అనేకం అమ్ముకునే స్థాయికి చేరకుండా ఉచితంగా పంచి పెట్టే స్థాయిలోనే ఉండిపోతున్నాయి. దాని ప్రభావం మంచి పుస్తకాలపైనా పడుతోంది. ఇప్పటికైనా మేలుకుని ప్రచురణ రంగాన్ని ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుకోకపోతే హస్తభూషణం కావలసిన పుస్తకం 'ఉత్త' భూషణంగానే ఎప్పటికీ ఉండిపోతుంది.

## రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చింది

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 29, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారులు పై వచ్చిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా



ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం నిజామాబాద్ అర్బన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒకటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు  వేల ఆర్థిక సాయం, రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే ఉంటుందని, వరి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పి విస్మరించిందన్నారు. కేవలం రైతులనే కాకుండా మహిళలకు, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎల్ నినో ప్రభావం రాష్ట్రం పై తీవ్రంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించిన పట్టించుకోలేదన్నారు. సమయం దాటిన తర్వాత ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చెప్పడం విడ్డూరమన్నారు. అప్పటికే రైతులు వరి వేసుకున్నారని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ, పోసి ప్రక్షాళన అంటూ లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారు కానీ రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ వ్యవహరించిన మాదిరిగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పథకాల్లో తన వాటాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే చేస్తున్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బోధన్ నుంచి జగిత్యాల వరకు 320 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ చేపట్టడం అభినందనీయమని చెప్పారు కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, హరీష్ రెడ్డి, సుగంధం హరీష్, పద్మా రెడ్డి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బంటు రాము, మల్కాయి మహేందర్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ఓబీసీ మోర్చరాష్ట్ర ప్రతినిధి స్వామి యాదవ్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు వనిత, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జస్పాల్ సింగ్, యువ మోర్చ రాష్ట్ర సహా కోశాధికారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 2బీహెచ్‌కే కాలనీకి వెలుగులు...ఐమాక్స్ లైట్లు ప్రారంభం

- కాలనీ వాసుల అభ్యర్థనకు స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు
- వెలుగులతో భద్రత మరింత మెరుగవుతుందన్న కాలనీ వాసులు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త



వనపర్తి నియోజకవర్గంలోని 2బీహెచ్‌కే కాలనీలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ ప్రజల అవసరాలను గుర్తించి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడానికి సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కాలనీ వాసుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.
2బీహెచ్‌కే వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మొదటి బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. రాత్రి వేళల్లో కాలనీలో వెలుతురు పెరగడంతో ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తగ్గడంతో పాటు భద్రతాపరంగా కూడా ఉపయోగకరంగా ఉంటుందని కాలనీ వాసులు తెలిపారు.



వనపర్తి జిల్లా శాసనసభ్యులు తూడిమేగారెడ్డి

ఈ సందర్భంగా 2బీహెచ్‌కే వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండోజు రాఘవచారి, ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్, గౌరవ అధ్యక్షుడు దప్పు స్వామి, నరేష్, రంగస్వామి, మన్యం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ ప్రజలందరికీ 2బీహెచ్‌కే వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండోజు రాఘవచారి, ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్ ధన్యవాదాలు తెలిపారు..

## బైక్ ప్రమాదంలో గాయపడిన బొమ్మన బోయిన రవీందర్

- పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి...

పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొమ్మన బోయిన రవీందర్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి, కాలు సర్జరీ అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రవీందర్‌ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ లలో ప్రారంభమైన సర్ ఫేస్-2 స్పెషల్ డ్రైవ్--ఓటరు నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువత








- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

నాచారం, సెప్టెంబర్ 29 ( మన మీ వార్త):

రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో సర్ ఫేస్-2 స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఉప్పల్ నియోజకవర్గం బి ఎల్ ఏ-1 పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ హెల్ప్ డెస్క్ వద్ద ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం స్పెషల్ డ్రైవ్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అర్హత కలిగిన యువత ఫారమ్-6 ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత పాత్ర కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఓటరు నమోదు చేసుకున్నారు. నింపిన ఫారమ్‌లను సంబంధిత బీఎల్ఓలకు ప్రభాకర్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ చంద్రమౌళి, హన్మంత్ బిరాధర్, గందమల్ల గోపి, రాజిరెడ్డి, వేణుగోపాల్, క్రాంతికుమార్, లింగం, మంజుల వాణి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ఎంటీ నగర్‌లో మూడు మతాల స్మశానవాటికలు ఏర్పాటు చేస్తాం

----ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, సెప్టెంబర్ 29 ( మన మీ వార్త):

హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో హిందూ, ముస్లిం, క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. క్రైస్తవుల స్మశానవాటిక ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పాస్టర్లు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో స్మశానవాటికల కోసం భూమి కేటాయించాలనే అంశాన్ని నాచారం మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చాలాకాలంగా తన దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువుకు తూర్పు వైపున, లక్ష్మీ స్టార్చ్ కంపెనీ వెనుక, ఇందిరానగర్ వైపు ఉన్న ప్రభుత్వ భూమిని హిందూ, ముస్లిం, క్రైస్తవుల స్మశానవాటికల కోసం కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ అంశంపై సంబంధిత ఎమ్మార్వోతో భూమిని సర్వే చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భూ కేటాయింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం అవసరమైన నిధులు మంజూరు చేయించి, మూడు మతాల ప్రజలకు సౌకర్యవంతమైన, ఆధునిక స్మశానవాటికలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌తో పాటు పాస్టర్లు కె. శాంసన్ , విలియం , ఎం . లాజరస్ , శ్యామ్ , స్టీఫెన్ , నెహెమయ్య , హేమంత్ , ఎలీయ్య , జోసెఫ్ , నాగయ్య పాల్ , గొంగల్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రి కొండా సురేఖ





మన మీ వార్త సెప్టెంబర్ 29వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

పేద ప్రజల ఆరోగ్య రక్షణకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి మాజీ మంత్రి కొండా సురేఖ ఈరోజు మాజీ మంత్రివర్యులు కొండా సురేఖ గారు వరంగల్ ఓసిటిలో గల క్యాంపు కార్యాలయంలో 61 లక్షల 61వేల రెండు వంద రూపాయల విలువ గల మొత్తం111 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకుకోవడానికి అయ్యే వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స కోసం వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో కంటే ఎక్కువగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

## అనారోగ్య బాధితులకు ఆపన్నహస్తం...సీఎం రిలీఫ్ ఫండ్

- వీపనగండ్లలో ఏడుగురు లబ్ధిదారులకు రూ.2.15 లక్షల ఆర్థిక సాయం
- ఖరీదైన వైద్య చికిత్సలకు సిఎంఆర్ఎఫ్ భరోసా
- అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త

వనపర్తి జిల్లా,వీపనగండ్ల మండల న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్ ) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని సర్పంచ్ మీసాల పర్వతమ్మ, ఉప సర్పంచ్ మధుగాని బాలు, పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.వీపనగండ్ల మండల కేంద్రంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న అర్హులైన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఈ ఆర్థిక సాయం మంజూరైనట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ముంతా వెంకటేష్‌కు రూ.60,000, మీసాల జయమ్మకు రూ.42,500, తప్పెట స్వాములుకు రూ.28,500, ఉజ్జూరు వెంకటేష్‌కు రూ.25,000, బోయ లక్ష్మయ్యకు రూ.20,000, ఆవుల శివుడికి రూ.17,500, మండ్ల కృష్ణయ్యకు రూ.8,000 చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది.మొత్తంగా ఏడుగురు లబ్ధిదారులకు రూ.2,01,500 ఆర్థిక సాయం మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మీసాల పర్వతమ్మ మాట్లాడుతూ ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో భరోసాను కల్పిస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...





printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్‌షాప్‌లో పాల్గొన్న వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్.





మన మీ వార్త సెప్టెంబర్ 29 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హైదరాబాద్:తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక వర్క్‌షాప్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంట రవికుమార్ మరియు జిల్లా, అసెంబ్లీ కన్వీనర్ కో కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ కీలక సమావేశానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, జిల్లాకు చెందిన అసెంబ్లీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు హాజరై, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా దిశానిర్దేశం పొందారు. -రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కన్వీనర్లు, కో-కన్వీనర్ల ఆధ్వర్యంలో సమర్ధవంతంగా ఎన్నికల వ్యూహాన్ని అమలు చేస్తామని, వరంగల్ జిల్లా నుండి భారీ మెజారిటీ సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి రాష్ట్ర నాయకులు బైరి మురళీకృష్ణ, శ్రీ లోకేశ్వరరావు, మంజులా రెడ్డి, జిల్లా నాయకులు పొట్టి శ్రీనివాస్ గుప్తా, మిట్టపల్లి కపిల్ కుమార్, పోనుగోటి వెంకట్రావు, కొంతం సంగీత్, కొప్పిరాల శైల శ్రీ గార్లు పాల్గొన్నారు.

## డాక్టర్ పల్లె కిషోర్ కుమార్‌కు ఘన సన్మానం



మీ వార్త సెప్టెంబర్ 29 సూర్యపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం... హైదరాబాద్ గుడ్ ఫ్రెండ్షిప్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పల్లె కిషోర్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు మెమెంటోతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. వివిధ రంగాల్లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లెకిషోర్ కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి వివిధ సందర్భాల్లో ఎన్నో అద్భుతమైన అవార్డులు, సన్మానాలు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో అభినందనలు, ప్రోత్సాహం అందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగుతూ సమాజానికి తన వంతు సేవ చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుడ్ ఫ్రెండ్షిప్ సంస్థ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొని డాక్టర్ పల్లెకిషోర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ గారి కి అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు ప్రదానం



మీ వార్త సెప్టెంబర్ 29 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా.... హైదరాబాద్లో మెగా ఈవెంట్స్ చైర్మన్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పల్లకి శోర్ కుమార్‌కు అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును ఘనంగా అందజేశారు. ఫిలిం ఛాంబర్ డైరెక్టర్లు, నిర్మాతలు, సినీ నటుల సమక్షంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.
ఈ సందర్భంగా పల్లకి శోర్ కుమార్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి ఇప్పటికే ఎన్నో అవార్డులు అందుకున్నానని, తాజాగా అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మెగా ఈవెంట్స్ చైర్మన్ శిరీష రెడ్డితో పాటు ఫిలిం ఛాంబర్ డైరెక్టర్లు, ప్రముఖ నిర్మాతలు, సినీ నటులు తదితరులు పాల్గొని పల్లకి శోర్ కుమార్‌ను అభినందించారు.

## కవితా పోటీల్లో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గురజాడ వెంకట అప్పారావు జయంతి సందర్భంగా ఆర్గనైజేషన్ ఆఫ్ గ్లోబల్లీ యునైటెడ్ టీచర్స్ సాహిత్య విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొని ప్రశంసా పత్రాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా తమలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీస్తూ రాష్ట్రస్థాయి వేదికలపై ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు విద్యార్థులలో ఆలోచనా పరిధిని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొంటూ కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు.

# హన్మకొండ పూర్వ డి పి ఆర్ ఓ అయూబ్ ఖాన్ పై విచారణకు ఆదేశం

- డిఆర్ఓ శ్రీనివాస్ ను విచారణ అధికారిగా నియమించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

మన మీ వార్త సెప్టెంబర్ 29 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హన్మకొండలో సమాచార, ప్రజా సంబంధాల శాఖాధికారిగా పనిచేసి ప్రస్తుతం వరంగల్ నగరపాలక సంస్థలో ప్రజా సంబంధాల అధికారిగా పనిచేస్తున్న అయూబ్ ఖాన్ పై విచారణకు జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశించారు. విచారణ అధికారిగా జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస్ ను కలెక్టర్ నియమించారు. 2026-2028 సంవత్సరానికి గానుజర్నలిస్ట్ ల అక్రిడిటేషన్ కార్డుల జారీలో డిపిఆర్ఓ అయూబ్ ఖాన్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని తెలుపుతూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ కి మంగళవారం రోజు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. పది మందితో కూడిన అక్రిడిటేషన్ కమిటీ రెండు దఫాలుగా సమావేశమై ప్రతీ జర్నలిస్ట్ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించడమైనది. అర్హులైన జర్నలిస్ట్ ను గుర్తిస్తూ అర్హతలేని జర్నలిస్ట్ ను పెండింగ్ లో పెడుతూ తీర్మానం చేయడం జరిగింది. అయినప్పటికీ అక్రిడిటేషన్ కమిటీ సిఫారస్ ను పక్కన పెట్టడంతో పాటు,కలెక్టర్ ను తప్పుదోవపట్టించి డిపిఆర్ఓ ఇష్టానుసారంగా కార్డులు మంజూరి చేశారు. రాజకీయ పార్టీల నాయకుల వద్ద పనిచేసే వారికి, రియల్ టర్లకు,జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు కార్డులు జారీ చేశారు. డి పి ఆర్ ఓ అయూబ్ సమక్షంలో జరిగిన రెండు అక్రిడిటేషన్ కమిటీ సమావేశాల జాబితాను సభ్యులకు ఇవ్వట్లేదని తెలుపుతూ కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగింది. పది మందితో కూడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గాడిపల్లి మధు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మస్కపురి సుధాకర్, కంకణాల సంతోష్, బోల్ల అమర్, గోకారపు శ్యాం, వల్లాల జగన్, ఎన్. బుచ్చిరెడ్డి, నయీమ్ కలెక్టర్ కి పిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఈ విషయాలపై సానుకూలంగా స్పందించి వెంటనే డిఆర్ఓ శ్రీనివాసు ను విచారణ అధికారిగా నియమించారు. గత జాబితా నుంచి అనర్హులను తొలగించి, వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని సభ్యులు కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్ రైల్వే స్టేషన్ రైల్వే కాలనీల్లో నీటి నాణ్యత తనిఖీలు

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 29, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-





దక్షిణ మధ్య రైల్వే (ఎస్ సీఆర్) పరిధిలో ప్రయాణికులు, రైల్వే వ్యవస్థకు సురక్షితమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ డివిజన్ పరిధిలోని నిజామాబాద్ రైల్వే స్టేషన్, అనుబంధ రైల్వే కాలనీల్లో తనిఖీలు నిర్వహణ, చర్యలు, నీటి నాణ్యత పర్యవేక్షణను మరింత బలోపేతం చేసింది. 21 ఆగస్టు నుంచి 28 సెప్టెంబర్ వరకు నిజామాబాద్ రైల్వే స్టేషన్ , రైల్వే కాలనీల్లో సేకరించిన 531 నీటి నమూనాలు తాగునీటికి అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నీటి నాణ్యత పై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ తాగునీరు ఎటువంటి కలుషితానికి గురికాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్లలో సరఫరా చేసే తాగునీరు ఇండియన్ రైల్వేస్ మెడికల్ మాన్యువల్ లో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే తరచుగా పరీక్షలు , పర్యవేక్షణ చేపట్టడం ద్వారా జోన్ వ్యాప్తంగా ఇదే స్థాయి అప్రమత్తతను కొనసాగించాలని అధికారులు, పర్యవేక్షకులను ఆయన ఆదేశించారు. ప్రయాణికులు, రైల్వే కాలనీ నివాసితులందరికీ శుభ్రమైన, సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీల్లో భూగర్భ జల వనరులు, మున్సిపల్ నీటి సరఫరా, నీటి నిల్వ సదుపాయాలు, క్లోరినేషన్ ప్రక్రియలు, నీటి పంపిణీ వ్యవస్థలను పరిశీలిస్తున్నారు. నీటి నాణ్యతపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం, అవశేష క్లోరిన్ స్థాయిలను ప్రతిరోజూ తనిఖీ చేయడంతో పాటు నీటిలో ఈ.కోలీ వంటి కలుషితాల ఉనికిని గుర్తించేందుకు క్రమం తప్పకుండా బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 134 తాగునీటి నమూనాలను బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహించగా, ఏ ఒక్క నమూనా కూడా అసురక్షితంగా గుర్తించబడలేదు. అలాగే ఏ నమూనా కూడా ఈ.కోలీ పాజిటివ్‌గా గుర్తించబడలేదు. ఇంజినీరింగ్, వైద్య విభాగాల అధికారులు సంయుక్తంగా తాగునీటి వనరులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్లు, హై లెవల్ రిజర్వాయర్లును తనిఖీ చేశారు.

# హనుమకొండ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 29 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మత్తు పదార్థాల దుష్ప్రభావం పై అవగాహన కార్యక్రమం యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కొంతమంది యువత సరదా, స్నేహితుల ప్రభావం, ఆసక్తి వంటి కారణాలతో మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు.
ఒకటి రెండు సార్లు తీసుకుంటే ఏమవుతుందనే నిర్లక్ష్య ధోరణి ప్రమాదకరమని, అదే క్రమంగా వ్యసనంగా మారి జీవితాన్ని నాశనం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్తు అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలు కేవలం శరీరానికి మాత్రమే హాని చేయవని, అవి మొత్తం కుటుంబాన్ని, సామాజిక సంబంధాలను, మానసిక ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తాయన్నారు. యువత తమ విలువైన జీవితాన్ని మత్తు పదార్థాలకు బలి చేయకుండా లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. మాదక ద్రవ్యాలు అనేది సమాజానికి పెద్ద సమస్యగా మారిందని, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నిలబడినప్పుడే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోగలమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తును కాపాడుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు.
కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.
మత్తు పదార్థాలకు అలవాటు పడితే వ్యక్తి శారీరకంగా, మానసికంగా, సామాజికంగా నష్టపోతారని తెలిపారు. విద్యార్థులు తమ స్నేహితుల్లో ఎవరైనా మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నట్లు గుర్తిస్తే వారిని చైతన్యపరచి సరైన మార్గంలోకి తీసుకురావాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సంచాలకులు ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ... జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవా భావన, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని, తమతో పాటు సమాజంలోని ఇతరులను కూడా చైతన్యపరచాలని కోరారు.
కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా వారి కుటుంబాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత క్రీడలు, విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.
నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ కుమార్‌స్వామి మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే చట్టపరమైన, ఆరోగ్యపరమైన, సామాజిక పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు బాధ్యతాయుతంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. యువత అప్రమత్తంగా ఉండి మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ చందర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. వరుసగా రెండో రోజూ పతనం.. సెన్సెక్స్ 243 పాయింట్లు లాస్

భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 242 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 64 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. సెన్సెక్స్ ఉదయం 72,633.68 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఒక దశలో 700 పాయింట్ల కనిష్ట నష్టాన్ని తాకింది. చివరకు కొంచెం కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 242.65 పాయింట్ల నష్టంతో 72,529.07 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 64.05 పాయింట్లు నష్టపోయి, 22,716.20 వద్ద ముగిసింది. సెనెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో నడిచాయి. అదానీ పోర్ట్స్ ఏకంగా 4.39 శాతం లాభపడింది. మరోవైపు హిందుస్తాన్ యునీలీవర్, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్ అత్యధికంగా 2.72 శాతం నష్టపోయింది. 30 ఇండెక్స్‌లో 12 షేర్లు లాభపడగా, 18 కంపెనీల షేర్లు నష్టాల్లో సాగాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50లో 17 షేర్లు లాభపడగా, 32 నష్టాల్లో ముగిశాయి. ఒకటి లాభనష్టాలు లేకుండా ఉంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఫ్లాట్‌గా ముగిసింది. 0.10 శాతం లాభపడిన రూపాయి డాలర్‌తో 95.97 వద్ద కొనసాగుతోంది.

# వీ హబ్ సంస్థతో సమీక్ష

- మహిళా పారిశ్రామికవేత్తలకు నైపుణ్యం, బ్రాండింగ్, మార్కెటింగ్‌లో ప్రోత్సాహం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు
- పప్పు మిల్లు ఆధునీకరణ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుపై సమీక్ష ..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 29 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం వర్ధన్నపేట నియోజక వర్గ అభివృద్ధి పై వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్లు వీ హబ్ సంస్థ డైరెక్టర్ ఊహ, వారి బృందంతో కలిసి సంబధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్ష లో మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు వారు తయారు చేసే ఉత్పత్తులకు మెరుగైన బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యల పై సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో మహిళల ఆధ్వర్యంలో కొనసాగుతున్న జీవనోపాధి, ఉత్పత్తుల తయారీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, ఆధునిక నైపుణ్య శిక్షణ, ఉత్పత్తుల నాణ్యత పెంపు, బ్రాండింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనపై చర్చించారు.

గ్రామీణ ప్రాంత మహిళలకు స్థానిక వనరుల ఆధారంగా ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు వీ హబ్ ద్వారా అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సూచించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడేలా నైపుణ్య శిక్షణతో పాటు ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం వీ హబ్ బృందం పర్వతగిరి మండలంలోని పప్పు మిల్లు ఆధునీకరణకు



సంబంధించిన ప్రతిపాదనలను, అలాగే వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేయనున్న ట్రైనింగ్ సెంటర్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించాలని సంబధిత అధికారులను సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజ, వరంగల్ ఆర్డీవో సుమ ,వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్, వీ హబ్ డైరెక్టర్ ఊహ వారి బృంద సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం గళమెత్తుదాం...అక్టోబర్ 2న డిమాండ్ల దినోత్సవం

- జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి
- కొత్త వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలి
- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- నిరసనను విజయవంతం చేయాలి, టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక-ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే--ఐజేయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు తెలిపారు. మంగళవారం జిల్లా కార్యదర్శి బి. రాజు ఆధ్వర్యంలో వనపర్తి కలెక్టర్ సముదాయ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు.తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు చేపట్టి, అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని ఆయన కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మీడియా రంగంలో చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,



జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గతంలో చట్టబద్ధంగా కల్పించిన ఉద్యోగ భద్రత, సేవా నిబంధనలు, వేతనాలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన హక్కులను పునరుద్ధరించాలని కోరారు.జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు.వనపర్తి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించడంతో పాటు అక్రిడిటేషన్, గుర్తింపు కార్డులు, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మాధవరావు కోరారు. అక్టోబర్ 2న జరిగే నిరసనలో జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి బి. రాజు, ఉపాధ్యక్షుడు కమల్ రెహమాన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, యూనియన్ సభ్యులు ముంత రవి, జియా, ముక్తార్, పీఆర్‌టీవీ చంద్రమౌళి, నరేష్, నజీర్, చాంద్ పాషా, బాలరాజు, జి స్వామి తదితరులు పాల్గొన్నారు...

# వయోవృద్ధులారా ఒక్క ఓటీపీ తో ఖాతా ఖాళీ కావచ్చు!

- సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
- కెవైసి , ఆధార్ అప్‌డేట్ పేరుతో వచ్చే కాల్స్‌కు స్పందించొద్దు
- ఓటీపీ , పిన్ , ఎటిఎం వివరాలు ఎవరికీ చెప్పొద్దు
- మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త





వనపర్తి టౌన్ న్యూస్ : అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వయోవృద్ధులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు మోసపూరిత కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకుల ద్వారా ప్రజలను మోసం చేస్తున్న తీరుపై అధికారులు అవగాహన కల్పించారు.కెవైసి అప్‌డేట్, ఆధార్ అప్‌డేట్ తదితర పేర్లతో ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని కోరడం, వివిధ రకాల లింకులు పంపించి వాటిని ఓపెన్ చేయాలని సూచించడం వంటి మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ అధికారులు అంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినప్పటికీ తొందరపడి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ సమాచారాన్ని వెల్లడించవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ , పిన్ , ఎటిఎం /డెబిట్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు వంటి రహస్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని అధికారులు స్పష్టం చేశారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులకు స్పందించకుండా ముందుగా వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు.సైబర్ నేరాలకు వయస్సుతో సంబంధం లేదని, 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వరకు వివిధ వయస్సుల వారు సైబర్ మోసాలకు గురైన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా వయోవృద్ధులు డిజిటల్ లావాదేవీల సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని అధికారులు తెలిపారు. అలాగే అనుమానాస్పద సైబర్ నేరాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి బాలాజీ, డిఐఓ రాకేష్ రెడ్డి, డిఎల్ఎస్ఎ కృష్ణయ్య, సీడీపీఓ అమృతమ్మ, డిడబ్ల్యూఓ సూపరింటెండెంట్ అరుంధతి, డిడబ్ల్యూఓ సుధారాణి పాల్గొన్నారు. అలాగే ఎస్సై అంజద్ అలీ, షీటీం, సైబర్ ఎస్సై రవి ప్రకాశ్, సైబర్ టీమ్ సభ్యులు పాల్గొని వయోవృద్ధులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు...

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి

ఫారం--18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త



వనపర్తి జిల్లా న్యూస్ : మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటరు జాబితా రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఓటరు జాబితా నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.నవంబర్ 1, 2026 నాటికి మూడేళ్లకు ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు అర్హులని, గతంలో ఓటరుగా నమోదై ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం తప్పనిసరిగా ఫారం--18లో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులకు నవంబర్ 6 చివరి తేదీగా తెలిపారు.ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆఫ్‌లైన్ దరఖాస్తులను పోస్టు ద్వారా లేదా స్వయంగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహిస్తారని, అవసరమైన చిరునామా ధ్రువీకరణ పత్రం, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా, డిసెంబర్ 10 వరకు అభ్యంతరాల స్వీకరణ, డిసెంబర్ 25న అభ్యంతరాల పరిష్కారం అనంతరం డిసెంబర్ 31న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన పట్టభద్రులు గడువులోగా నమోదు చేసుకోవాలని కోరారు...

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- పాడి గేదెల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ కుటుంబాల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముందడుగు
- పాడి గేదెల పెంపకంతో ప్రతి నెలా నమ్మకమైన ఆదాయం
- శ్వేత విప్లవంతో గ్రామీణ కుటుంబాల ఆర్థిక బలోపేతం
- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పాడి గేదెలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట,కామారం, పెంచికల పేట, నీరుకుల్లా గ్రామాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పాడి గేదెలను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.పాడి పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభించి, వారు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.శ్వేత విప్లవం తీసుకురావడంలో భాగంగా దామెరలో మహిళలతో పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో 40 వేల కుటుంబాలను డైరీలో చేర్చుతామని అన్నారు.పాడి గేదెలను సక్రమంగా సంరక్షిస్తూ, పాడి ఉత్పత్తిని పెంచుకొని అదనపు ఆదాయం పొందాలని లబ్ధిదారులకు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలను వినియోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు

## ఏహెచ్‌ఎస్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

మన మీ వార్త సెప్టెంబర్ 29 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్ మంగళవారం రామంజాపూర్‌లోని ఏహెచ్‌ఎస్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పీఓ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న బోధనా విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల రికార్డులు, అకాడమిక్ సంబంధిత వివరాలను కూడా పరిశీలించారు. విద్యార్థులు విద్యలో ముందుకు సాగేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పీఓ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన మరియు ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సమస్యలు మరియు అవసరాలపై సిబ్బందితో పీఓ వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, అవసరమైన సౌకర్యాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



పీఓ ఆకస్మిక తనిఖీ సందర్భంగా పాఠశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సమరభేరి -- చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

- 9/10/2026 రోజున సభను విజయవంతం చేయాలి -

రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్





బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 29 (మన మీ వార్త)

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ్ రాజ్, ఆధ్వర్యంలో, మేడ్చల్ జిల్లాలో మాన్యవర్ కాన్షీరాం గారి 20వ వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న "బహుజన రాజ్యాధికార సమరభేరి -- చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 09/10/2026 రోజున సాయంత్రం ఐదు గంటలకి బడంగ్‌పేట్‌లో జరగనున్న వర్ధంతి సభను 50.000 వేల మంది కార్యకర్తలతో ఈ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శీలం అనిత రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ వేముల బాలస్వామి, జిల్లా ఉప అధ్యక్షులు అప్పా రావు, ఎస్.కె. వాలి, గ్యారా గోవర్ధన్, రాజయ్య, దయానద్, ఆసియా, నర్సింగరావు, శ్రీనివాస్ డాక్టర్ అలీ, బూరీ, శ్రీరామ్, మరియు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# జవహర్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.

జవహర్ నగర్, సెప్టెంబర్ 29: (వార్త ప్రతినిధి)

హిందూ దేవతలు హిందూ విశ్వాసాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా నిరసిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపు మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ బుద్ధి శ్రీనివాస్ జవహర్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం. హిందూ దేవతలు మరియు హిందూ విశ్వాసాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా నిరసిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు గారి పిలుపు మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ బుద్ధి శ్రీనివాస్ అన్నగారి సూచన మేరకు రోజుకు జవహర్ నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ చౌరస్తా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

ఈసందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షులు కళికోట కమలాకర్ మాట్లాడుతూ:"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హిందూ దేవతలను, కోట్లాది మంది హిందువుల విశ్వాసాలను కించపరిచేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఒక వర్గం ఓట్ల కోసం, హిందూ సమాజాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఆయన అహంకారానికి నిదర్శనం. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కించపరిస్తే బిజెపి శ్రేణులు చూస్తూ ఊరుకోవు. రేవంత్ రెడ్డి గారు తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మహిపాల్ రెడ్డి, డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు నరేష్ యాదవ్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శులు ముచ్చర్ల యాదగిరి, అనిల్ కుమార్ గుప్తా, బొమ్మ యాదగిరి, ఉపాధ్యక్షులు మధ్యబోయిన రాజు, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఓరుగంటి లత, నాయకులు గిరికత్తుల వెంకన్న, కొరిపెల్లి దయాకర్, శాగ అనిల్, రామంచ క్రాంతి, చందు కురుమ, ఇంద్రపాల సత్యం, రాజేష్, మహిళా నాయకురాలు రేసోజు భవాని, నరసింహ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో చౌరస్తాను హోరెత్తించారు. రోజుకు జవహర్ నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ చౌరస్తా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.



**ఈసందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షులు కళికోట కమలాకర్ మాట్లాడుతూ:**

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హిందూ దేవతలను, కోట్లాది మంది హిందువుల విశ్వాసాలను కించపరిచేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఒక వర్గం ఓట్ల కోసం, హిందూ సమాజాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఆయన అహంకారానికి నిదర్శనం. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కించపరిస్తే బిజెపి శ్రేణులు చూస్తూ ఊరుకోవు. రేవంత్ రెడ్డి గారు తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మహిపాల్ రెడ్డి, డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు నరేష్ యాదవ్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శులు ముచ్చర్ల యాదగిరి, అనిల్ కుమార్ గుప్తా, బొమ్మ యాదగిరి, ఉపాధ్యక్షులు మధ్యబోయిన రాజు, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఓరుగంటి లత, నాయకులు గిరికత్తుల వెంకన్న, కొరిపెల్లి దయాకర్, శాగ అనిల్, రామంచ క్రాంతి, చందు కురుమ, ఇంద్రపాల సత్యం, రాజేష్, మహిళా నాయకురాలు రేసోజు భవాని, నరసింహ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో చౌరస్తాను హోరెత్తించారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యం

**- ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్**

**- ప్రజాస్వామ్య వ్యవస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసిన జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి: ఎస్ఎఫ్ఐ**

పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లాపరకాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో "ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లు సెమినార్ అమరవీరుడు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకొని, నేటి పాలకుల నిరంకుశ పోకడల నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ పరకాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లలిఅనే అంశంపై నిర్వహించిన విస్తృత స్థాయి సెమినార్‌లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు.

- సందర్భంగా దామెర కిరణ్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థలు కేంద్ర పాలకుల చేతిలో బంధీలుగా మారుతుండటం తీవ్ర ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రధానంగా జ్ఞానేశ్ కుమార్ అవలంబిస్తున్న పక్షపాత ధోరణి, ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్య పునాదులనే కదిలిస్తున్నాయని విమర్శించారు.

- జ్ఞానేశ్ కుమార్ హయాంలో రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉంటూ నిష్పాక్షికంగా వ్యవహరించాల్సి ఉండగా, అధికార పక్ష ప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కరూ అన్నారు.

- ఎన్నికల నిర్వహణ, విధివిధానాల్లో ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి, అత్యంత గోప్యంగా మరియు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం. ప్రజాస్వామ్యం కి తూట్లు పొడవటం మే అని వాపోయారు.

- రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక సూత్రాలకు, సమానత్వ హక్కులకు విఘాతం కలిగిస్తూ నిర్ణయాలు అమలు చేయడం.అనేది నియతల వ్యవహరించటం వల్లన ప్రజాస్వామ్య దేశం లో అలాంటి నియంతలకు చోటు లేదు అన్నారు.

- స్వయంప్రతిపత్తి కలిగిన వ్యవస్థల విశ్వసనీయతను దెబ్బతీసి, ప్రజలకు ఆయా వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని పూర్తిగా సడలేలా చేయడం.

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దామెర కిరణ్ డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని



కాపాడుకోవాల్సిన ప్రాథమిక బాధ్యత విద్యార్థి లోకంపైనే ఉందన్నారు. యువత, విద్యార్థులు చైతన్యవంతమై రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

- ఈ సెమినార్‌లో ఎస్ఎఫ్ఐ పరకాల డివిజన్ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ మండల కార్యదర్శి సాయి తేజ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ పట్టణ కార్యదర్శి అఫ్రోజ్ పరకాల పట్టణ గర్ల్స్ కన్వీనర్ శ్రీ వర్ష శాయంపేట మండల అధ్యక్షుడు ఇస్మాయిల్ మండల ఉపాధ్యక్షుడు రాహుల్ పట్టణ ఉపాధ్యక్షుడు వినీత్ సన్నీ విద్యార్థులు పాల్గొన్నారు

# బీజేపీ వినతిపత్రంతో కదిలిన అధికార యంత్రాంగం..

**- ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు :బిజెపి**

**- పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్**

పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల: ప్రభుత్వ భూములు, భవనాలను పరిరక్షించడంతో పాటు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అడ్డుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ--పరకాల పట్టణ శాఖ చేపట్టిన పోరాటానికి స్పందన లభించింది. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న సర్వే నంబర్ 950లోని ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 11-09-2026న పరకాల తహసీల్దార్ (ఎమ్మార్వో)కు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే బీజేపీ సమర్పించిన వినతిపత్రంపై స్పందించిన పరకాల ఎమ్మార్వో సంబంధిత ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి, అక్కడ ప్రభుత్వ స్థలానికి సంబంధించిన హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు

బీజేపీ లేవనెత్తిన ప్రజా సమస్యపై అధికారులు



స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును బీజేపీ పరకాల పట్టణ శాఖ నాయకులు సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు భవిష్యత్‌లో ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులని, వాటి పరిరక్షణలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

ప్రజల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, వాటికి పరిష్కారం లభించే వరకు నిరంతరం కృషి చేయడమే బీజేపీ పరకాల పట్టణ శాఖ లక్ష్యమని బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశంపై బాధ్యతాయుతంగా స్పందిస్తూ ప్రజల పక్షాన బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థల పరిరక్షణకు చర్యలు తీసుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించిన పరకాల తహసీల్దార్ (ఎమ్మార్వో)కు బీజేపీ పరకాల పట్టణ శాఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంతీలాల్, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు వేముల సధారాణి, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఉడుత చిరంజీవి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుబాసి కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మెంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలను ఢీ కొన్న రైలు

**హైదరాబాద్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రైలు ఢీకొని సుమారు వందకు పైగా గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. అషాపూర్ సమీపంలోని కేఫాల్ వద్ద మంగళవారం ఉదయం ఈ దుర్ఘటన జరిగింది. కాజీపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలపై నిద్రిస్తున్న గొర్రెల మందపై నుంచి వెళ్లడంతో ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు.ప్రమాద జరిగిన సమయంలో గొర్రెల కాపర్లు రైల్వే ట్రాక్‌కు కొద్దిదూరంలో నిద్రిస్తుండటంతో ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున రైలు వచ్చే సమయంలో శబ్దానికి గొర్రెలు భయాందోళనకు గురై ట్రాక్‌పైకి పరుగులు తీయడంతో ఎక్కువ గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ క్రమంలో వేగంగా వస్తున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్ గొర్రెలను ఢీకొట్టడంతో అవి చనిపోయాయి.సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు. ప్రమాద తీవ్రతకు గొర్రెలు శరీరావయవాలు ఛిద్రమై ట్రాక్‌పై పడిపోవడంతో ఆ ప్రాంతమంతా అత్యంత విషాదకరంగా మారింది. జీవనాధారమైన గొర్రెలు మృత్యువాత పడటంతో గొర్రెల కాపర్లు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అధికారులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు

**బాధ్యులైన పోలీసులను గుర్తించాలని డీజీపీకి ఆదేశం**

**హైదరాబాద్ :** అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించారన్న పోలీసుల వాదనకు ఆధారాలు లేవని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించింది. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేలా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని హైకోర్టు సూచించింది.

# జనగామ వరి కోత యంత్రాల (హార్వెస్టర్ల) అద్దె ఛార్జీలపై వ్యవసాయ, రవాణా శాఖల సమన్వయ సమావేశం



మన మీ వార్త సెప్టెంబర్ 29వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మంగళవారం, వరి సేకరణ, పంట కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వరి కోత యంత్రాల (హార్వెస్టర్ల) గంట అద్దె ఛార్జీల నిర్ణయంపై వ్యవసాయ శాఖ, రవాణా శాఖ అధికారులు, హార్వెస్టర్ యజమానుల మధ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదా నష్టం కలగకుండా, వారికి అనుకూలంగా ఉండే విధంగా హార్వెస్టర్ల అద్దె ఛార్జీలను నిర్ణయించాల్సిన అవసరాన్ని అధికారులు సూచించారు. అదే సమయంలో హార్వెస్టర్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిర్వహణ ఖర్చులు, ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పర అవగాహనతో నిర్ణయానికి రావాలని చర్చించారు. హార్వెస్టర్ యజమానులు మాట్లాడుతూ.. వరి కోత యంత్రాలను ప్రధానంగా వ్యవసాయ అవసరాల కోసం మాత్రమే వినియోగిస్తున్నందున, వీటిపై కమర్షియల్ పన్ను కాకుండా పన్ను మినహాయింపు (టాక్స్ ఎగ్జెంప్షన్) కల్పించాలని అధికారులను కోరారు. హార్వెస్టర్ల నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, రైతులకు అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని పన్ను మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పంట కోత సమయంలో ధాన్యం నష్టం జరగకుండా, నాణ్యమైన రీతిలో కోత పూర్తయ్యేలా హార్వెస్టర్ల సాంకేతిక ప్రమాణాలను సక్రమంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా యంత్రాల స్రావీ (స్పీడ్), ఫ్యాన్ బ్లేడ్లు, మోటార్ సెట్టింగ్స్ తదితర అంశాలను పంటకు అనుగుణంగా సరైన స్థాయిలో ఉంచాలని సూచించారు. ధాన్యం నేలపై రాలిపోకుండా, పంటలోని ధాన్యం వృథా కాకుండా, తాలు లేకుండా శుభ్రంగా ధాన్యం లభించే విధంగా హార్వెస్టర్లను సాంకేతికంగా సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల రైతులకు పంట నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హార్వెస్టర్ల అద్దెకు సంబంధించి నిర్దేశిత రేట్లు, యంత్రాల వినియోగ విధానం, పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు క్లస్టర్ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) ఆధ్వర్యంలో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, హార్వెస్టర్ అద్దె ఛార్జీలు, కోత విధానం, యంత్రాల సాంకేతిక అంశాలపై రైతులకు పూర్తి సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల రైతులకు, హార్వెస్టర్ యజమానులకు మధ్య పరస్పర అవగాహన పెరిగి, పంట కోతల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
రానున్న వరి కోతల సీజన్‌లో రైతులకు సకాలంలో యంత్రాలు అందుబాటులో ఉండేలా, పంట నష్టం లేకుండా కోతలు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, హార్వెస్టర్ యజమానులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ సమావేశంలో జనగామ, పెంబర్తి, తదితర మండలాలకు చెందిన హార్వెస్టర్ యజమానులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# హనుమకొండ వీవో భవనాల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలిలి

**- రుణాల వసూలులోపు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



మన మీ వార్త సెప్టెంబర్ 29 వరంగల్ ఉమ్మడి జిల్లా.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వీవో భవనాలు, రుణాల వసూళ్లు, తదితర అంశాలపై డీఆర్డీఏ, సెర్ప్, స్త్రీనిధి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం జిల్లాలో వివిధ దశల్లో ఉన్న వీవో భవనాల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వీవో భవనాలు, రుణాల వసూళ్లు, మహిళా డెయిరీ, తదితర అంశాలపై డీఆర్డీఏ, సెర్ప్, స్త్రీనిధి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా వీవో భవన నిర్మాణాల పురోగతి, రుణ వసూలు, డిఆర్డిఏ, సెర్ప్, స్త్రీనిధి సంబంధిత అంశాలపై డీపీఎంలు, ఏపీఎమ్ లను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకు లింకేజీ రుణాల వసూలు వంద శాతం చేయాలన్నారు. ఎన్పీఏ శాతం జీరో గా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. పరకాల మహిళా డెయిరీని సాధ్యమైనంత వరకూ త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డీపీఎంలు రాజేంద్రప్రసాద్, సరిత, పద్మప్రియ, అనిత, దయాకర్, స్త్రీనిధి ఆర్ఎం రమేష్, ఏపీఎంలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పురపాలక అధికారి వ్యవహారం వివాదాస్పదం

**మద్యం మత్తులో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఫోన్ చేసినట్లు ఆరోపణ**

**ఫోన్‌లో దుర్భాషలు, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు**

**సదరు అధికారిని అదుపులోకి తీసుకుని పోలీసుల విచారణ**

**ఘటనపై పూర్తి అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది**

శ్రీకాళహస్తిలో ఓ పురపాలక అధికారి వ్యవహారం వివాదాస్పదంగా మారింది. మద్యం మత్తులో స్థానిక ప్రజాప్రతినిధికి ఫోన్ చేసి దుర్భాషలాడటంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సదరు అధికారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.శ్రీకాళహస్తి పురపాలక కార్యాలయంలో ఆర్ఐ స్థాయి అధికారిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి వ్యవహారం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు అధికారి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఫోన్ చేసి దుర్భాషలాడటంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు రంగంలోకి దిగి సదరు అధికారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం.

## కవితా పోటీల్లో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గురజాడ వెంకట అప్పారావు జయంతి సందర్భంగా ఆర్గనైజేషన్ ఆఫ్ గ్లోబల్లీ యునైటెడ్ టీచర్స్ సాహిత్య విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొని ప్రశంసా పత్రాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా తమలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీస్తూ రాష్ట్రస్థాయి వేదికలపై ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు విద్యార్థులలో ఆలోచనా పరిధిని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొంటూ కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం లిటరరీ సమన్వయకర్త డా. పి. కిషన్ మాట్లాడుతూ.. విద్యార్థులలోని సాహిత్య అభిరుచిని గుర్తించి ప్రోత్సహించడానికి కళాశాల నిరంతరం కృషి చేస్తుందన్నారు. గురజాడ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశంసా పత్రాలు సాధించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. తెలుగు అధ్యాపకుడు ఎ. కపిల్ మాట్లాడుతూ.. గురజాడ వెంకట అప్పారావు తెలుగు సాహిత్యానికి అందించిన నూతన ఒరవడిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చక్కని భావాలతో కవితలు రాసి ప్రతిభ చాటారని పేర్కొన్నారు. మాతృభాషలోని గొప్పతనాన్ని, భావవ్యక్తీకరణను అలవర్చుకుంటూ విద్యార్థులు నిరంతరం సాహితీ ప్రయాణాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. జి. సాయిప్రసాద్, ఎస్. కె. ముజీబ్, జె. యోగలక్ష్మి, ఎస్. పెంటన్న, కె. శ్రీకాంత్ తో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## బోర్ మోటర్ల చోరీలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్..

**రాయపోల్, సెప్టెంబర్ 29 :** రైతుల వ్యవసాయ బోర్‌వెల్ మోటర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని సిద్దిపేట జిల్లా రాయపోల్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.1.13 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. తొగుట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కే. లతీఫ్ సోమవారం వివరాలను వెల్లడించారు. గత కొంతకాలంగా రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి మొత్తం ఐదు చోరీ కేసులకు పాల్పడిన పురుషోత్తం బాబు (37) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో చోరీల వైపు మళ్లిన నిందితుడు, తన ద్విచక్ర వాహనంపై గ్రామ శివార్లలోని వ్యవసాయ భూములకు వెళ్లి బోర్ మోటర్లను రంపం సహాయంతో కట్ చేసి అపహరించేవాడు. అనంతరం వాటిని ఇనుప సామగ్రి కొనుగోలు చేసే గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించి వచ్చిన డబ్బును ఖర్చు చేసేవాడని విచారణలో వెల్లడైంది. ఇటీవల లింగారెడ్డిపల్లి గ్రామ శివారులో చోరీ చేసిన మోటరును గజ్వేల్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీలను గమనించి పారిపోవడానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకుని తనిఖీ చేయగా, బైక్‌పై ఒక మోటర్‌తో పాటు చోరీలకు ఉపయోగించిన రంపం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణలో గత కొన్ని నెలలుగా జరిగిన చోరీలకు తానే పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## కుటుంబ కలహాలతో భర్త హత్య రోకలిబండతో కొట్టి చంపిన భార్య?

**మంచిర్యాల, సెప్టెంబర్ 29 :** మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్‌లో దారుణ ఘటన చోటుచేసు కుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో వైద్య మోహన్(40) అనే వ్యక్తిని అతడి భార్య రోకలిబండతో కొట్టి హత్య చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన మోహన్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మంచిర్యాల పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు దారితీసిన కారణాలపై దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే హత్యకు కారణమా? మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా, మృతుడు వైద్య మోహన్ ఓ యూట్యూబ్ ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హిందూ దేవుళ్లనై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ

**హైదరాబాద్** రేవంత్ రెడ్డి దేవుళ్ల పై చేసిన వ్యాఖ్యలు హిందూ ధర్మానికి అవమానమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు అన్నారు. గతంలో కూడా తాగేవాళ్ల కు ఒక దేవుడు అని అవమాన కరం గా మాట్లాడారు . ఖైరతా బాద్ ఎన్నికల దృష్టి తో ముస్లింల ఓటు బ్యాంకు కోసం చేస్తున్న వ్యాఖ్యలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిస్తున్నామని అన్నారు.

## శ్రీకాళహస్తి పురపాలక అధికారి వ్యవహారం వివాదాస్పదం

**మద్యం మత్తులో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఫోన్ చేసినట్లు ఆరోపణ**

**ఫోన్‌లో దుర్భాషలు, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు**

**సదరు అధికారిని అదుపులోకి తీసుకుని పోలీసుల విచారణ**

**ఘటనపై పూర్తి అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది**

శ్రీకాళహస్తిలో ఓ పురపాలక అధికారి వ్యవహారం వివాదాస్పదంగా మారింది.

# దోమలపై దండయాత్ర, వార్డుల్లో ముమ్మరంగా డ్రై డే

**– సీజనల్ వ్యాధుల నివారణకు 'డ్రై డే' కార్యక్రమం**

**– వార్డుల్లో పారిశుధ్య పనుల పరిశీలన.. ప్రజలకు అవగాహన**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త**

వనపర్తి జిల్లా న్యూస్ : సీజనల్ వ్యాధుల నియంత్రణకు వనపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'డ్రై డే ట్యూస్‌డే--ఫ్రైడే' కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. జిల్లా కలెక్టర్,








అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు, 7వ వార్డు, 29వ వార్డు, 30వ వార్డుల్లో అధికారులు, పారిశుధ్య సిబ్బంది పర్యటించి పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, మేనేజర్ ప్రత్యేకంగా 29వ వార్డును సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వృద్ధికి అవకాశం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు తొలగించడం, మురుగు కాలువలు శుభ్రం చేయడం, రోడ్లను శుభ్రపరచడం వంటి పనులు చేపట్టారు. మురుగునీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి అక్కడ బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందు చల్లారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రజలకు డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తికి దోమలే ప్రధాన కారణమని వివరిస్తూ,



ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...

# 460 ఎకరాల భూ సమస్యపై ఎస్టీ కమిషన్ దృష్టి

- భూ సమస్యకు రెండు నెలల్లో పరిష్కార మార్గం చూపిస్తా
- ఆస్పత్రి నిర్మాణం పూర్తయినా వైద్య సేవలు ఎందుకు అందడం లేదు?
- పోడు భూములపై క్షేత్రస్థాయిలో ఎస్టీ కమిషన్ పరిశీలన
- భూ హక్కులు,వైద్యం, రహదారులు, గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టి
- తండాల్లో పర్యటించిన ఎస్టీ కమిషన్ సభ్యులు
- గిరిజన సమస్యలపై నేరుగా క్షేత్రస్థాయిలో ఆరా
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుసేన్

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త**

దేశంలో ఎక్కడ గిరిజనులకు సమస్య ఎదురైనా వారి హక్కుల పరిరక్షణకు, న్యాయం జరిగేలా చూడటానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ముందుంటుందని కమిషన్ సభ్యులు జాటోత్ హుసేన్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పలు గిరిజన తండాలను సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎనికితాండాలో గిరిజనులతో సమావేశమైన జాటోత్ హుసేన్ వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**460 ఎకరాల భూ సమస్యపై దృష్టి...**

మండలంలోని 27 తండాల పరిధిలో ఉన్న సుమారు 460 ఎకరాల భూములకు సంబంధించిన సమస్యను గిరిజనులు తన దృష్టికి తీసుకువచ్చారని జాటోత్ హుసేన్ తెలిపారు. భూమిలేని నిరుపేదలకు హక్కులు కల్పించాలనే ఉద్దేశంతోనే భూ పరిమితి చట్టాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు హక్కులు కల్పిస్తే









ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ భూ సమస్యకు సంబంధించిన అంశాలను పూర్తిగా పరిశీలించి రెండు నెలల్లోగా పరిష్కార మార్గాన్ని చూపించేందుకు కృషి చేస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. ప్రజావాణి ద్వారా కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**ఆస్పత్రి ఉన్నా.. వైద్య సేవలు ఎక్కడ?**

కర్నె తండాలోని తుల్జా భవాని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, అక్కడ నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆస్పత్రిని జాటోత్ హుసేన్ పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణం పూర్తయి ప్రారంభమైనప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి రాలేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఆస్పత్రి ప్రజలకు ఎప్పటి నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది? వైద్య సిబ్బంది, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా సంబంధిత అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

**రోడ్డు కోసం ఎదురుచూపులు...**

వనపర్తి మండలంలోని సవాయి గూడెం తండాను సందర్శించిన కమిషన్ సభ్యులు రహదారి సౌకర్యం లేక



స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తండాకు రహదారి సౌకర్యం కల్పించే అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**పోడు భూములపై క్షేత్రస్థాయి పరిశీలన...**

కిష్టగిరి తండా వద్ద గిరిజన రైతులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను జాటోత్ హుసేన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు తెలిపారు. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జాటోత్ హుసేన్ పేర్కొన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని సూచించారు. గిరిజనుల భూ హక్కులు, వైద్య సేవలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, షెడ్యూల్డ్ తెగల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# క్రషర్ ముసుగులో మెటల్ మాఫియా దందా?

- బిల్లు 20 టన్నులు – బరువు 40 టన్నులు!
- బిల్లు తక్కువ, లోడ్ ఎక్కువ?
- ఉదయం 3 గంటల నుంచి టిప్పర్, ట్రాక్టర్ ల జాతర – అడ్డుకట్ట ఎక్కడ?
- ఈ-ట్రాన్సిట్ పాస్ చెబుతున్నదేమిటి? వెయ్ బ్రిడ్జి వద్ద తూకం వేస్తే అసలు లెక్క బయటకు వస్తుందా?

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 మీ వార్త :**

వనపర్తి జిల్లా న్యూస్ :వనపర్తి జిల్లాలో క్రషర్ల నిర్వహణ, స్టోన్ మెటల్ రవాణాపై అనేక అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. కొన్ని యూనిట్లు అన్ని అనుమతులతో నడుస్తున్నాయా? మరికొన్ని యూనిట్లు పర్మిషన్ లేకుండానే నడుస్తున్నాయా? అనే ప్రశ్నలకు అధికారిక తనిఖీల్లోనే సమాధానం దొరకాల్సి ఉంది.

**లీజ్ ఎంత? తవ్వకం ఎంత? – సమగ్ర సర్వే ఎప్పుడు?**

మైనింగ్ లీజుకు కేటాయించిన విస్తీర్ణం, వాస్తవ తవ్వకాల మధ్య తేడా ఉందా? అనే ఆరోపణలు ఉన్నాయి. 5 ఎకరాలకు లీజు తీసుకుని 10 ఎకరాలు తవ్వుతున్నారా? అన్నది తేలాలంటే లీజు పత్రాలు, మైనింగ్ ప్లాన్, పర్యావరణ అనుమతులు, పీసీబీ అనుమతులు, రాయల్టీ రికార్డులపై కలెక్టర్ స్థాయిలో సమగ్ర సర్వే జరగాలి.

**క్రషర్ కు పర్మిషన్ ఉంది, మైనింగ్ కు ఉందా?**

క్రషర్ యూనిట్ కు అనుమతి ఉండటం వేరు, ముడి రాయి తెచ్చే మైనింగ్ లీజుకు అనుమతి ఉండటం వేరు. "క్రషర్ కు పర్మిషన్ ఉంది" అనే పేరుతో అక్రమంగా తవ్విన మెటల్ ను చట్టబద్ధం చేస్తున్నారా? అనే ఆరోపణ ఉంది. దీనికి ప్రతి లోడ్ కు – బిల్లు ? ఈ-ట్రాన్సిట్ పాస్ ? డిస్పాచ్ రిజిస్టర్ ? వెయ్ బ్రిడ్జి స్లిప్ ను క్రాస్ వెరిఫై చేయాలి.

**ఓవర్ లోడింగ్ పై అసలు ప్రశ్న ఇదే!**

ఆర్సి లో నమోదైన జివిడబ్ల్యూ , అనుమతించబడిన లాడెన్ వెయిట్, వాహన ఖాళీ బరువు, వాస్తవ లోడ్ – ఈ నాలుగింటిని సరిపోల్చితే ఓవర్ లోడింగ్ బయటపడుతుంది. నిబంధన ప్రకారం 25 టన్నులకు మించకూడదు, కానీ 30-40 టన్నులతో తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇది రోడ్లకు ముప్పు, ప్రభుత్వ ఆదాయానికి గండి.

**పగలు క్రషింగ్, రాత్రి రవాణా?**

స్థానికుల ఆరోపణ ప్రకారం పగటిపూట క్రషింగ్ జరిగితే, రాత్రి 11 గంటల తర్వాత, తెల్లవారుజామున 3 గంటల నుండి పానగల్-వనపర్తి, కొత్తకోట-వనపర్తి, పెబ్బేరు-వనపర్తి రహదారులపై భారీ టిప్పర్ల,ట్రాక్టర్ ల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమయంలో ఆర్సి , పర్మిట్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, లైసెన్స్, బిల్లులు, ఈ-ట్రాన్సిట్ పాస్, వెయ్ బ్రిడ్జి రసీదులను తనిఖీ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని ప్రజలు అంటున్నారు.



**ఒకే బిల్లు - 24 గంటల రన్నింగ్?**

ఒకే బిల్లును ఒకటి కంటే ఎక్కువ వాహనాలకు ఉపయోగిస్తున్నారా? ఒకే ఈ-ట్రాన్సిట్ పాస్ నంబర్ పై వేర్వేరు వాహనాలు తిరుగుతున్నాయా? అన్నది డిజిటల్ రికార్డుల పరిశీలనతో తేలిపోతుంది.



**ప్రజల డిమాండ్ - స్పెషల్ డ్రైవ్!**

ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ ఎంత? వసూలు



అవుతున్నది ఎంత? ఓవర్ లోడింగ్ తో బిటీ , పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతింటున్నాయా? అనే అంశాలపై జిల్లా మైనింగ్, రవాణా, పీసీబీ అధికారులు సమన్వయంతో పగలు, రాత్రి తేడా లేకుండా ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమం ఉంటే చర్యలు తీసుకోవాలి, నిబంధనల ప్రకారం నడిచే వారికి ఇబ్బంది కలగకూడదు అన్నది స్థానికుల అభిప్రాయం.

రేపటి సంచికలో పార్ట్ -2 : వనపర్తి జిల్లాలో ఏ క్రషర్ కు ఎన్ని పర్మిషన్లు ఉన్నాయి? అధికారిక లెక్కలు బయటకు వస్తాయి...

# మోదీ రాజీనామా చేయాలి

ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో మార్పులపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిపడింది. ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రధానికి పూర్తి సమాచారం ఉందని, ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. ప్రధాని పదవిలో కొనసాగేందుకు మోదీకి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా, ఎస్ఐఆర్‌పై ప్రధానంగా చర్చించారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.




**'సీఈసీని తొలగించాలి'**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సీఈసీకి ఇకపై నైతిక, సంస్థాగత అధికారం లేదని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని కూడా కోరింది. ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపించింది. తొలగించినట్లు చెబుతున్న 13 కోట్ల 30 లక్షల మంది ఓటర్ల పేర్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోరింది.

**'మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలు'**

ఎన్నికల సంఘం, ప్రధాని–హోంమంత్రి వ్యవస్థ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతోందని జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని అన్నారు. ఎన్నికలపై రాహుల్ గాంధీ గతంలో లేవనెత్తిన అంశాలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాహుల్ గాంధీ గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తారని జైరాం రమేశ్ తెలిపారు. గత 18–19 నెలలుగా ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ ఆధారాలను ప్రజల ముందు ఉంచుతున్నారని చెప్పారు.

ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై గత పది నెలల్లో పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. ఈ అంశాన్ని కూడా కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ కార్యదర్శికి తమ అభిప్రాయాలను తెలియజేశారని కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ విషయం ప్రధాని దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు.

ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై ప్రధానికి సమాచారం ఉన్నందున, ఈ విషయంలో ఆయన జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్ చర్యలు ప్రధాని నరేంద్ర మోదీ సమ్మతి లేకుండా జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం తమ నిర్ణయాలన్నీ చట్టపరమైన ప్రక్రియ ప్రకారమే జరుగుతున్నాయని చెబుతోంది. ఒక సంస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలకు చట్టపరమైన ఆధారం ఉందని పేర్కొంది.

**దేశవ్యాప్తంగా నిరసనలు**

ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ ఇకపై దేశవ్యాప్తంగా ఉద్యమించాలని నిర్ణయించింది. పార్లమెంట్‌లో, కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. శాంతియుతంగా, కానీ తీవ్ర స్థాయిలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై బుధవారం కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సమావేశం కానున్నాయి. ఆ సమావేశంలో తదుపరి కార్యాచరణపై ఉమ్మడి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.

# దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు

అసోం, బంగాల్, కేరళ రాష్ట్రాల్లోని 16 ప్రాంతాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ మంగళవారం సోదాలు చేపట్టింది. 'జమాత్–ఉల్–ముజాహిదీన్ బంగ్లాదేశ్' (జేఎంబీ)కు అనుబంధంగా ఉన్న 'ఇమామ్ మహ్మూదర్ కఫిలా' కు సంబంధించిన ఉగ్రవాద కుట్ర, అసోంలో యువతను తీవ్రవాద భావజాలం వైపు మళ్లింపుపై ఈ సోదాలు నిర్వహించింది. మొత్తం 16 ప్రాంతాల్లో 10 అసోంలో, 5 బంగాల్‌లో ఒకటి కేరళలో ఉన్నాయి. విచారణ కోసం అసోంలోని బార్పేట జిల్లాకు చెందిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. అరెస్టు అయిన వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఐఎంకే పన్నిన ఉగ్రవాద కుట్రకు సంబంధించి 11 మంది నిందితులపై ఎన్ఐఏ అభియోగాలు నమోదు చేసిన మూడు నెలల తర్వాత సోదాలు నిర్వహించింది. అసోంలోని బార్‌పేట జిల్లాలో, ఆజాద్ నగర్ నిచుకా ప్రాంతాల్లోని పలు చోట్ల ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. విచారణ కోసం అస్సాంలోని బార్పేట జిల్లాకు చెందిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. అరెస్టు అయిన వారిని సోర్భోగ్‌కు చెందిన ఫరూక్ అబ్దుల్లా, జాకీర్ హుస్సేన్, చాంద్‌బార్ అలీ, బార్పేట రోడ్‌కు చెందిన ముస్తఫిజుర్ రెహమాన్, నిషకాకు చెందిన యాకూబ్ అలీ, హౌలీలోని జషిహతిపరా గ్రామానికి చెందిన రకీబుల్ ఇస్లాంలుగా గుర్తించారు. ఈ ఆపరేషన్ సమయంలో అనేక కీలకమైన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.




మరోవైపు బంగాల్‌లోని దక్షిణ దినాజ్‌పుర్ జిల్లా కుష్మారి ముందేహర్ గ్రామానికి చెందిన ముజిబుర్ రెహమాన్ (26) ఇంటిపై 'జమాత్–ఉల్–ముజాహిదీన్' ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో దర్యాప్తు అధికారులు సోదాలు నిర్వహించారు. ముజిబుర్ ఇంటికి దూరంగా ఉండి చదువుకుంటుండగా, జనవరిలో పోలీసులు తమ ఇంటికి వచ్చి అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని అతడి తండ్రి మిజానూర్ రెహమాన్ చెప్పారు. అప్పటి నుంచి ముజిబుర్ పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం అతడి ఆచూకీ గానీ, కార్యకలాపాల గురించి గానీ ఎవరికీ తెలియదు. ఎన్ఐఏ వర్గాల సమాచారం ప్రకారం, ముజిబుర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, నిందితుడి కుటుంబ సభ్యులు, స్థానికులు మాత్రం, అతడు తన ఉన్నత చదువులతో పాటు ఖురాజ పరీక్షకు కూడా సన్నద్ధమవుతున్నాడని అంటున్నారు. గత జనవరి వరకు అతడు ఇంట్లోనే ఉన్నప్పటికీ, ఆ తర్వాత అతడి ఆచూకీ లేకుండా పోయింది. సుమారు ఏడు లేదా ఎనిమిది నెలల క్రితం పోలీసులు అతడి నివాసంలో సోదాలు నిర్వహించినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. బంగాల్, అసోం, త్రిపురతో సహా ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలాన్ని విస్తరించేందుకు ఐఎంకే పన్నిన కుట్రలో నిందితులు చురుకుగా పాల్గొన్నట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ కుట్రలో ఉగ్రవాద సంస్థ ఎజెండాను ప్రచారం చేయడం, సులభంగా ప్రభావితమయ్యే యువతను తీవ్రవాదం వైపు మళ్లించడం, భారతదేశంలో ఆ సంస్థ నెట్‌వర్క్‌ను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకుంది. గువాహటిలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో నిందితులపై 'భారతీయ న్యాయ సంహిత–2023', చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం–1967'లోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. భారత్‌లో నిషేధిత సంస్థ జేఎంబీ దుర్మార్గపు ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, ఆ సంస్థకు చెందిన సీనియర్ సభ్యుడు ఇమామ్ మహమూద్ హబీబుల్లా 'ఐఎంకే ని స్థాపించినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. రహస్య సమావేశాలు, మతపరమైన భావజాల ప్రచారం, తీవ్రవాద సాహిత్యాన్ని పంపిణీ, ఐఎంకే/జెఎంబి నాయకత్వానికి మద్దతుగా భారత్‌కు వ్యతిరేకంగా డిజిటల్ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈ మార్గాల ద్వారా భారతదేశంలో ఐఎంకే/జెఎంబి ఉనికిని విస్తరించడానికి ఈ 11 మంది నిందితులు కుట్ర పన్నినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు.

# భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

భారత్– చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే నేడు మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభిప్రాయపడ్డారు. సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. సోమవారం న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు స్పందించారు. "గతంతో పోలిస్తే ప్రస్తుతం సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా అని నన్ను అడిగితే, 'అవును' అని అంటాను. 2024తో పోలిస్తే అవి మరింత మెరుగ్గా ఉన్నాయి." అన్నారు. 2020లో భారత్–చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నిలిచిపోయాయని జైశంకర్ చెప్పారు. వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా జారీ, విమాన సర్వీసులు మాత్రం ప్రభావితమయ్యాయని వివరించారు. ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పరిష్కారం కాగానే, సంబంధాలు మెరుగుపడటం సహజమని అన్నారు.




"మేము ఒక అత్యంత ప్రాథమిక సూత్రానికి వచ్చాం. సరిహద్దు పరిస్థితే మన సంబంధాల స్థితిని నిర్ణయిస్తుంది. సరిహద్దులో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా, సంబంధాలు మాత్రం సాధారణంగా ఉండాలని ఆశించడం సాధ్యం కాదు. సరిహద్దు పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్న కొద్దీ, మన సంబంధాలు కూడా సాధారణ స్థితికి వస్తాయి. సంబంధాలు సాధారణ స్థితికి రావడం వల్ల మన ఇద్దరికీ ప్రయోజనం చేకూరుతుంది. ఒక నిర్దిష్ట సమస్యపై మాత్రమే పూర్తిగా దృష్టి సారించి, తద్వారా నష్టపోయే పరిస్థితిని నేను కోరుకోను. నాకు అనుకూలమైన పరిష్కారం దొరికితే, దానినే ఎంచుకోవడానికి నేను ప్రాధాన్యం ఇస్తాను"

"మన మధ్య సంబంధాల్లో ప్రతిష్టంభన లేదా క్షీణత అనేది వాస్తవానికి మనలో ఎవరికీ ప్రయోజనం చేకూర్చదు. పైగా దీనివల్ల మూడో పక్షాలే లాభపడతాయి. ఇదే విషయాన్ని భారత్? చాలా కాలంగా చైనాకు చెబుతోంది. అలాగే, 'ఇతరులకు ప్రయోజనం చేకూర్చే సమస్యలో మనం చిక్కుకుపోకూడదు' అనే అత్యంత ప్రాథమిక దౌత్య సూత్రాన్ని కూడా మేము నిలకడగా పాటించాం. ఏ కారణం చేతనో, చైనా పక్షం దీనిని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది. అయితే, ఆ సుదీర్ఘ ప్రతిష్టంభన మన ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడలేదని నా అభిప్రాయం. అది వారికి కూడా ఏ విధంగానూ మేలు చేయలేదు. మన సంబంధాల్లో మెరుగుదల అనేది కేవలం చైనాతోనే కాకుండా, ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాల్లోనూ మన స్థానాన్ని బలోపేతం చేస్తుందని నేను భావిస్తున్నాను." అని జైశంకర్? అన్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే బ్రిక్స్ (దీ=×జూ) సదస్సు కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం వంటి పరిణామాలు జరిగాయి.

**'భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోకుంటే ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం'**

మరోవైపు సీమాంతర ఉగ్రవాదమే భారత్‌కు ఉన్న ప్రధాన ఆందోళన అని విదేశాంగమంత్రి ూ.జైశంకర్ అన్నారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రపంచంలో మరే దేశం కూడా భారత్‌లా ఉగ్రవాద బాధితురాలిగా లేదన్నారు. కీలకమైన ఈ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోకపోతే ద్వైపాక్షిక సంబంధాలపై కచ్చితంగా ప్రతికూల ప్రభావం పడుతుందని జైశంకర్ హెచ్చరించారు. మరోవైపు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారైతే ఇరు దేశాల సంబంధాలు మరింత మెరుగుపడతాయని జైశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్ హయాంలో అమెరికా–పాకిస్థాన్ మధ్య బంధం బలపడుతున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ

భారత్‌లో జరుగుతున్న 'తరంగ్ శక్తి 2026' విన్యాసాల్లో అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్–35ఏ లైట్నింగ్ ఐఐ స్టెల్త్ ఫైటర్ జెట్‌లు చరిత్రాత్మకంగా పాల్గొనడంపై ఇండియాలోని యూఎస్ ఎంబసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ అధునాతన విమానం భారత గగనతలంలోలోకి అడుగుపెట్టిందని పేర్కొంది. ఎఫ్–35ఏ విమానాలు తరంగ్ శక్తి విన్యాసాల్లో భాగంగా భారత్‌లో తమ తొలి అడుగు వేస్తున్నాయని వెల్లడించింది. అదే సమయంలో ఈ విమానం అసాధారణ సామర్థ్యాలను, అలాగే భారత వైమానిక దళం (ఐఏఎఫ్), దాని మిత్ర దేశాల ఎయిర్‌ఫోర్స్‌లతో కలిసి ఇది సృష్టించే విలువైన ద్వైపాక్షిక శిక్షణా అవకాశాలను కూడా చెప్పింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో భారత్‌లోని యూఎస్ ఎంబసీ పోస్ట్ పెట్టింది. "అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్–35ఏ లైట్నింగ్ ఐఐ స్టెల్త్ ఫైటర్ జెట్‌లు తరంగ్ శక్తి– 2026లో పాల్గొన్నాయి. తద్వారా ఈ అధునాతన విమానం భారత గగనతలంలో తొలిసారిగా కార్యాచరణలోకి దిగింది. స్టీల్త్, అధునాతన సెన్సార్లు, సమాచార భాగస్వామ్య సామర్థ్యాలను కలపడం ద్వారా ఎఫ్–35 విమానాలు భారత వైమానిక దళం, ఇతర భాగస్వాములతో కలిసి శిక్షణ పొందేందుకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయి. తద్వారా రెండు దేశాల మధ్య సైనిక సహకారం, సమన్వయం, రక్షణ సంసిద్ధత మరింత బలపడుతుంది. "

**జోధ్‌పుర్ వేదికగా 'తరంగ్ శక్తి' విన్యాసాలు**

తరంగ్ శక్తి రెండో విడత విన్యాసాలు రాజస్థాన్‌లోని జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో సెప్టెంబరు 26న ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 12 వరకు జరుగుతాయి. 'పవర్ ఇన్ పార్ట్‌నర్‌షిప్' (భాగస్వామ్యంలో శక్తి) అనే థీమ్‌తో ఈ ఏడాది ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. అగ్రరాజ్యం అమెరికాతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, యూఏఈలకు చెందిన వాయుసేన బృందాలు విన్యాసాల్లో పాల్గొంటాయని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మంగళవారం ప్రకటించింది. అలాగే ఇంకొన్ని దేశాలు పరిశీలకులుగా హాజరవుతాయని స్పష్టం చేసింది. దేశ రక్షణ సామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు వివిధ దేశాల వాయుసేనల మధ్య సమన్వయాన్ని పెంపొందించడమే ఈ విన్యాసాల ప్రధాన ఉద్దేశమని వెల్లడించింది.

**భారత్ తరఫున ఏయే విమానాలంటే?**

యూఎస్ ఎఫ్–35తో పాటు ఫ్రాన్స్ రఫేల్, యూఏఈ ఎఫ్–16, బంగ్లాదేశ్ సీ–130జే విమానాలు రెండు వారాలపాటు విన్యాసాలు చేపట్టనున్నాయి. భారత్ తరఫున రఫేల్, మిరాజ్–2000, జాగ్వార్, తేజస్, మిగ్–29, సుఖోయ్–30ఎంకేఐ తదితర విమానాలు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయి. ఏరో ఇండియా 2025లో ఎఫ్–35 (ఫ్–35) పాల్గొన్నప్పటికీ తరంగ్ శక్తిలో మాత్రం తొలిసారి ప్రదర్శన ఇదే. 2024లో జరిగిన తరంగ్ శక్తి మొదటి విడత విన్యాసాల్లో ఎఫ్–35 పాల్గొనలేదు. కాగా, తరంగ్ శక్తి విన్యాసాల ప్రధాన ఉద్దేశం వివిధ దేశాల వైమానిక దళాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం, వ్యూహాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే. తరంగ్ శక్తి మొదటి విడత విన్యాసాలు 2024లో జరిగాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ విన్యాసాలు జరుగుతాయి. తరంగ్ శక్తి–2026 విన్యాసాలు ఐఏఎఫ్ తన కార్యాచరణ నైపుణ్యాన్ని, సంస్థాగత నైతిక విలువలను ప్రదర్శించడానికి ఒక ప్రధాన వేదికగా ఉపయోగపడతాయి. అదే సమయంలో నిర్మాణాత్మక రక్షణ దౌత్యం, ప్రాంతీయ భద్రత, శాశ్వత సైనిక భాగస్వామ్యాల పట్ల భారత్ దృఢమైన నిబద్ధతను ఇవి పునరుద్ఘాటిస్తాయి.

**అమెరికా వైమానిక శక్తి జోధ్‌పుర్‌కు చేరుకుంది!: సెర్గియో గోర్**

తరంగ్ శక్తి విన్యాసాలు ప్రారంభమైన రోజే భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బహుళపక్ష వైమానిక విన్యాసాలలో అమెరికా అగ్రశ్రేణి ఐదో తరం యుద్ధ విమానాలు తొలిసారిగా ప్రదర్శించడాన్ని చూడటానికి తాను ఆసక్తిగా ఉన్నానని అన్నారు. "అమెరికా వైమానిక శక్తి జోధ్‌పుర్‌కు చేరుకుంది! 'తరంగ్ శక్తి' విన్యాసాలలో తొలిసారిగా పాల్గొనేందుకు ఆరు ఎఫ్–35 లైట్నింగ్ ఐఐ యుద్ధ విమానాలు, 200 మందికి పైగా వైమానిక దళ సిబ్బంది ప్రస్తుతం భారతదేశంలో ఉన్నారు. భారత వైమానిక దళం, భాగస్వామ్య దేశాల విమానాలతో కలిసి అమెరికాకు చెందిన అత్యున్నత శ్రేణి ఐదో తరం యుద్ధ విమానాలు 'తరంగ్ శక్తి'లో అరంగేట్రం చేయడం పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నాను." అని సెర్గియో గోర్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

దేశ రాజధాని దిల్లీలో మహిళల భద్రతను కోరుతూ విద్యార్థులు చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. యువతులు, ముఖ్యంగా జెన్‌జీకి చెందినవారు ఈ నిరసనల్లో భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలపై జరిగిన నేరాల కారణంగా వారిపైనే ఆంక్షలు విధించకూడదని పేర్కొన్నారు. సురక్షితమైన బహిరంగ ప్రదేశాలు ఉండాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలను ఇంట్లోనే బంధించడం ఈ నేరాలకు పరిష్కారం కాదన్నారు. ఈ మేరకు రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

**'ప్రభుత్వం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుంది'**

బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థను సమూలంగా మార్చాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మహిళలపై వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని ఆయన యువతను కోరారు. ఎందుకంటే ప్రభుత్వం కేవలం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుందని పేర్కొన్నారు. శాంతియుత నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు అని, ఆ నిరసనలకు తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని ప్రకటించారు. ఎల్ఎస్ఆర్ (లేడీ శ్రీరామ్) కాలేజీ దగ్గర్లోని పార్కుకు వాకింగ్ కోసం కోసం వెళ్లిన ఒక యువతి అత్యాచారానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు, సోషల్ మీడియా చూస్తే బిహార్‌లో ఒక బాలికపై, యూపీలో మరొకరిపై, పంజాబ్‌లో ఇంకొకరిపై అత్యాచారం జరిగిందన్న వార్తలు కనిపిస్తున్నాయని అన్నారు. "మహిళలపై జరిగిన నేరాలకు వారిని శిక్షించడం ఆపండి. దేశవ్యాప్తంగా మహిళలు వీధుల్లో నడవడానికి భయపడుతున్నారు. వేధింపులు, అత్యాచారానికి గురవుతామని భయపడుతున్నారు. దీనికి ప్రభుత్వ సమాధానం– ఇంట్లోనే ఉండండి. ఇది పురుషాధిక్య ధోరణ తీరు: బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థ. దీనిని బద్దలు కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. మహిళలపై నేరాలకు ప్రతిస్పందనగా బహిరంగ ప్రదేశాలను సురక్షితంగా మార్చాలి. నేరాలకు పాల్పడిన వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెట్టాలి. మహిళలపై నేరాలను అరికట్టేందుకు వారిని ఇళ్లలోనే బంధించడం పరిష్కారం కాదు. దేశంలోని వీధులను సురక్షితంగా మార్చాలి. మహిళలను వేధించే పురుషుల మనస్తత్వాన్ని మార్చాలి. మహిళలపై దాడి చేసే వారిని త్వరితగతిన, ఎటువంటి మినహాయింపు లేకుండా శిక్షించడమే పరిష్కారం."

**స్టూడెంట్స్ నిరసనలు**

ఈ నెల ప్రారంభంలో దక్షిణ దిల్లీలోని ఆస్థా కుంజ్ పార్కులో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన నేపథ్యంలో మహిళల భద్రత కోసం దిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు నిరసనలకు దిగారు. మొదటి నిరసన ప్రదర్శన సెప్టెంబర్ 23న జరిగింది. ఆ రోజు దిల్లీ విశ్వవిద్యాలయం, దాని అనుబంధ సంస్థలైన లేడీ శ్రీరామ్ కాలేజ్ ఫర్ ఉమెన్, మిరాండా హౌస్, గార్గీ కాలేజ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీకి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. క్యాంపస్‌ల పరిసరాల్లో వేధింపులు, నిఘా లేమి, పోలీసు పహారా, ఇంకా విద్యాసంస్థలకు రాకపోకలు సాగించే మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసనలకు రాహుల్ మద్దతు ప్రకటించారు.

**బీజేపీ సీఎంపై ఆప్ ఫైర్**

అలాగే దేశ రాజధాని దిల్లీలో మహిళలు, విద్యార్థుల భద్రతపై ఆప్ సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళల భద్రత విషయంలో దిల్లీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించింది. "బీజేపీ మహిళా ముఖ్యమంత్రి వల్ల దిల్లీ ఏం సాధించింది? కల్కాజీ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా 17 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఎల్ఎస్ఆర్ వంటి ప్రతిష్టాత్మక కళాశాల కూడా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. దిల్లీలో ప్రతిరోజూ బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. " అని దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మరోవైపు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని జనగణన కమిటీ (డెమోగ్రఫీ ప్యానెల్) గత 15 ఏళ్ల జనన, వాహన రిజిస్ట్రేషన్లు, పాఠశాల నమోదులు, ఆస్తి లావాదేవీలకు సంబంధించిన మతాల వారీగా డేటాను రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కోరినట్లు వచ్చిన వార్తలపై కాంగ్రెస్ స్పందించింది.

# వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత–ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో దళితుల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం వచ్చిందని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం పేరుతో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని.. వారిపై దళితులపై అట్రాసిటీలు ఆగాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా పని చేశారని, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఖర్గే



హాజరైన వేదికను అనంతరం శుద్ధి చేయడం అత్యంత దారుణమని భట్టి విమర్శించారు. బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం దక్కుతుందని భట్టి విక్రమార్క అన్నారు.

అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. సమాజానికి వ్యతిరేకంగా మనువాద భావజాలాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణామాలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోందన్నారు. తెలంగాణలో గతంలో కాంగ్రెస్ దళిత నేతలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సందర్భంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనను కూడా అద్దంకి దయాకర్ ప్రస్తావిం చారు. 'ఢిల్లీలో పెద్ద మోదీ.. గల్లీలో చిన్న మోదీ కేసీఆర్' సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఖర్గేపై దాడిని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. కాగా, దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.

# ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్‌గా 'ఖైరతాబాద్'

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎస్?ఐఆర్? ప్రక్రియ తర్వాత జరిగే మొదటి ఎన్నిక కావడంతో ఈ రకంగా కూడా దీనికి ఎక్కువగా ప్రాధాన్యం ఏర్పడింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు గెజిట్ నోటిఫికేషన్ వెలువడినందున త్వరలోనే ఇక్కడ ఎన్నిక ఉండొచ్చని రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నాయి.

**రెండో స్థానంలో దానం**

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు 63,068 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి 34,666, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డికి 33,549 ఓట్లు వచ్చాయి. 28,402 ఓట్ల ఆధిక్యంతో బీఆర్ఎస్ పార్టీ గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం దానం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి బరిలో దిగి ఓటమి చెందారు. బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి ఎంపీగా గెలుపొందగా, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు అక్కడ మూడో స్థానం దక్కింది. కిషన్‌రెడ్డికి అత్యధికంగా 4,73,012 ఓట్లు రాగా, దానం నాగేందర్‌కు 4,23,068, పద్మారావుకు 1,29,586 ఓట్లు వచ్చాయి.

**లోక్‌సభ ఫలితంలో బీఆర్ఎస్**

ఇదే లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం బీఆర్?ఎస్? అభ్యర్థికి ఆధిక్యం రాగా, రెండో స్థానంలో కాంగ్రెస్, మూడో స్థానంలో బీజేపీలు నిలిచాయి. ఇక్కడ పద్మారావుకు 67,368 ఓట్లు, దానం




నాగేందర్‌కు 45,358, కిషన్? రెడ్డికి 38,094 ఓట్లు వచ్చాయి. లోక్‌సభ ఫలితంలో బీఆర్?ఎస్ మూడో స్థానంలో నిలిచినా, ఖైరతాబాద్‌లో మాత్రం 22 వేల ఓట్ల ఆధిక్యం సాధించడం ఆ పార్టీకి అక్కడ ఉన్న పట్టుకు నిదర్శనంగా చూడవచ్చు. కానీ వచ్చేది ఉప ఎన్నిక కావడంతో అనేక అంశాలు ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**అభ్యర్థులెవరో, పార్టీలు ఎటు మొగ్గుచూపుతాయో?**

ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేయడం దాదాపు ఖరారనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన పీజేఆర్? కుమార్తె విజయారెడ్డి తదితరులు కూడా ప్రయత్నించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. బీఆర్?ఎస్ అభ్యర్థి ఎవరన్నది ఇక్కడ ప్రస్తుతం కీలకమైన అంశం కానుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు ప్రయత్నిస్తుండగా, పీజేఆర్? కుమారుడు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మళ్లీ బరిలోకి దిగే అవకాశాలుండగా, ఇక్కడ కూడా ఇంద్రసేనారెడ్డి, జూటూరి కీర్తిరెడ్డి తదితరులు కూడా సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు పార్టీలు ఈ స్థానాన్ని దక్కించుకోవడానికి హోరాహోరీగా తలపడనుండటం ఆసక్తిని రేపుతుంది.

**ఖైరతాబాద్ సీటు 2024 ఏప్రిల్ నుంచే ఖాళీ**

ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానం 2024 ఏప్రిల్ 23 నుంచే ఖాళీగా ఉన్నట్లు శాసనసభ సెక్రటరీ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. 2023 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి నుంచి బీఆర్?ఎస్? తరఫున గెలిచిన దానం నాగేందర్ అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు మేరకు ఈ నోటిఫికేషన్ జారీ చేసినట్లు శాసనసభ సెక్రటరీ తిరుపతి తెలిపారు.

# దూరం తక్కువ, భారం ఎక్కువ

## గ్రీన్ సెస్‌తో ఆర్టీసీకి దూరమవుతున్న ప్రయాణికులు!

గ్రేటర్ హైదరాబాద్‌లో సిటీ బస్సు ప్రయాణికులపై విధించిన ఎలక్ట్రిక్ బస్సుల గ్రీన్ సెస్ ఆర్టీసీ ఆదాయ లెక్కలను తారుమారు చేసింది. 2025 అక్టోబరు 6 నుంచి కనీస ఛార్జీ పెరగడంతో కొద్ది దూరం ప్రయాణికులు ఆర్టీసీ బస్సులకు దూరమవుతున్నట్లు అధికారులు గుర్తించారు. మొదటి మూడు స్టేజీలకు అదనంగా రూ.5, ఆ తర్వాత స్టేజీలకు అదనంగా రూ.10 గ్రీన్‌సెస్ కింద వసూలు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఛార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ ప్యానెల్స్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ సెస్(పన్ను) విధిస్తున్నారు. కనీస ఛార్జీ పెరగడంతో ముఖ్యంగా 3 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించే వారికి బస్సు ఛార్జీ వాస్తవానికి కొంత భారంగా మారింది. ప్రతి రోజు సిటీ బస్సుల్లో 25 నుంచి 26 లక్షల మంది ప్రయాణం చేస్తుంటారు. కనీస ఛార్జీ అధికంగా ఉండటంతో ప్రయాణికులు ఆటోలు, బైక్ ట్యాక్సీలను ఆశ్రయిస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. ఫలితంగా సిటీ బస్సుల్లో స్వల్ప దూరం ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా తగ్గినట్లు సమీక్షలో తేలింది.

**మెట్రోలో కనీస ఛార్జీ రూ.11గా మాత్రమే**

కనీస ఛార్జీ ఏసీ బస్సుల్లో రూ.20, నాన్ ఏసీ బస్సుల్లో రూ.15గా వసూలు చేస్తున్నారు. అర కిలో మీటరు దూరం ప్రయాణానికైనా రూ.15, 20 చెల్లించాల్సిన పరిస్థితి




ఏర్పడింది. ఇదే సమయంలో ఏసీతో ఆహ్లాదకర ప్రయాణం ఉండే మెట్రోలో కనీస ఛార్జీ రూ.11గా మాత్రమే ఉండటం గమనార్హం. ఈ క్రమంలో కనీస ఛార్జీని తగ్గించే అంశంపై సూత్రప్రాయంగా నిర్ణయించామని, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని రవాణాశాఖ ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

**సెస్ ద్వారా సమకూరే నిధులపై ప్రభావం**

తెలంగాణకు కొత్తగా వచ్చే 2,200 ఈవీ బస్సులకు డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సుమారు రూ.390 కోట్ల ఖర్చు అవుతుంది. కనీస ఛార్జీ తగ్గిస్తే సెస్ ద్వారా సమకూరే నిధులపై ప్రభావం పడుతుందని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం కోరాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది.

**నగరం మొత్తాన్ని కవర్ చేసేలా**

హైదరాబాద్ మొత్తాన్ని కవర్ చేసేలా ఆర్టీసీ సుదూర బస్సు సర్వీసులను కూడా నడుపుతోంది. ఇండస్ట్రీయల్ ప్రాంతాలు, టూరిజం ప్రదేశాలు, శివారులోని నివాస ప్రాంతాలను అనుసంధానించడానికి 15 సర్వీసులను అధికారులు ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు ఒకే బస్సులో సగటున 50 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అవకాశం ఉంది. దీనివల్ల రెండు లేదా మూడు సార్లు బస్సులు మారాల్సిన అవసరం కూడా ఉండదు. హైదరాబాద్ శివారు ప్రాంతాల ప్రజలు ఇప్పుడు గోల్కొండ, చార్మినార్, బొటానికల్ గార్డెన్, శిల్పారామం, బిర్లా మందిర్, హుస్సేన్ సాగర్, దుర్గం చెరువు, చిలుకూరు బాలాజీ ఆలయం వంటి ప్రముఖ ప్రదేశాలను సులభంగా సందర్శించవచ్చు.

# నిజామాబాద్‌లో కొత్త వరికి అధిక ధర - హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేయడం ప్రారంభించిన రాష్ట్రంలోని మొదటి జిల్లా నిజామాబాద్. అందువల్ల ఇతర జిల్లాల కంటే ఇక్కడ కోతలు ఒక నెల ముందుగానే మొదలవుతాయి. వారం రోజుల క్రితమే నూర్పిడి పనుల సందడి మొదలైంది. మరోవైపు 'ఎల్?నినో' ప్రభావం వల్ల ఇతర జిల్లాల్లో వరి సాగు గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో కోతకు వస్తున్న కొత్త వరికి బంగారంలా అధిక ధర లభిస్తోంది. నూర్పిడి కేంద్రాల వద్దే నేరుగా అధిక ధరలకు వరిని కొనుగోలు చేయడానికి ప్రైవేట్ వ్యాపారులు తీవ్రంగా పోటీపడుతున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 67.30 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఎల్?నినో కారణంగా ఈ సీజన్‌లో కేవలం 55.89 లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు వేశారు. అంటే గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణంలో 17% తగ్గుదల నమోదైంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ, మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఈ తగ్గుదల తీవ్రంగా ఉంది. ఈ సీజన్‌లో జూన్ నెలలో నేను పది ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. పంటలో కొంత భాగం కోత పూర్తయిన తర్వాత మిర్యాలగూడకు చెందిన ఒక వ్యాపారికి కల్లం దగ్గరే అమ్మేశాను. క్వింటాలుకు రూ.3,025 చొప్పున 50 బస్తాలు



అమ్మాను – మదన్ భాస్కర్, ఎడపల్లి రైతు

**బరువు తగ్గుతుందనే ఆందోళన లేదు**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణంలో 98% మేర వరి సాగు జరిగింది. నిజామాబాద్?లో 4.30 లక్షల ఎకరాల్లో, కామారెడ్డి జిల్లాలో 3.20 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. నిజాం సాగర్ ప్రాజెక్ట్, స్థానిక చెరువులు వర్షపు నీటితో నిండటంతో, రైతులు తమ పంటలు ఎండిపోకుండా కాపాడుకోగలిగారు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో 15 లక్షల క్వింటాళ్ల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు కోతలు మొదలవడంతో, ముడి వరికి క్వింటాలుకు రూ.3,000 వరకు ధర లభిస్తోంది. అలాగే ఆరబెట్టే సమయంలో బరువు తగ్గుతుందనే ఆందోళన రైతులకు లేకుండా పోయింది. ప్రస్తుతం కేఎన్?ఎం 1638 సన్న రకం వరి క్వింటాలుకు రూ.3,020 చొప్పున అమ్ముడవుతోంది. ఖరీఫ్‌లో నేను 7 ఎకరాల్లో వరిని సాగు చేశా. 37 క్వింటాళ్ల సన్న రకం వరి దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన ఒక వ్యాపారి క్వింటాలుకు రూ.3,020 చొప్పున ముడి వరిని కొనుగోలు చేశారు

**ప్రభుత్వం మద్దతు ధర కంటే ఎక్కువ**

'ఎ' గ్రేడ్ సన్నరకం వరికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,461 మద్దతు ధరను నిర్ణయించింది. రూ.500 బోనస్‌ను కలుపుకుంటే, మొత్తం ధర రూ.2,961 అవుతుంది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో సన్నరకం వరికి క్వింటాలుకు రూ.3,000 ధర లభిస్తోంది. బీపీటీ రకం వరి పంట మరో వారంలో కోతకు సిద్ధమవుతుందని అంచనా. క్వింటాలుకు రూ.3,500 వరకు ధర పలకవచ్చని వ్యాపారులు భావిస్తున్నారు. దీనివల్ల సన్న రకం వరికి క్వింటాలుకు సగటున రూ.3,000 నుంచి రూ.3,500 వరకు ధర లభిస్తుందని రైతులు ఆశిస్తున్నారు. వరి ధరలు పెరుగుతుండటంతో రాబోయే రోజుల్లో బియ్యం ధరలు కూడా మరింత పెరిగే అవకాశం ఉంది.

# సిరిసిల్లలో రేవంత్ అసలు టార్గెట్ ఇదేనా?

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ గడపలోనే ఆయన వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా రాజకీయంగా మానసిక ఆధిపత్యం సాధించాలనేది కాంగ్రెస్ ప్రధాన వ్యూహం. సెప్టెంబర్ 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించబోయే సభ సాధారణ ప్రభుత్వ కార్యక్రమంగానో లేదా పార్టీ సభగానో కాకుండా అంతకు మించి ఉండబోతోందన్న సంకేతం కనిపిస్తోంది. ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఇదే చర్చ కూడా. ఎందుకంటే రేవంత్ ఎంచుకున్నది సాధారణ నియోజకవర్గం కాదు. అది కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల. అక్కడే భారీ బహిరంగ సభ.. దానికి ముందు నాలుగు కిలోమీటర్ల రోడ్‌షో.. రాష్ట్రంలోని కీలక మంత్రులు, కాంగ్రెస్ నేతల మోహరింపు.. నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల నుంచి జన సమీకరణ.. ఇవన్నీ చూస్తే రేవంత్ పర్యటనను కేవలం అభివృద్ధి కార్యక్రమాల పర్యటన కాదు.. మరోవైపు బీఆర్ఎస్ కంచుకోటలో కాంగ్రెస్ రాజకీయ శక్తిని ప్రదర్శించడ కూడా ఈ సభలోని రెండు ప్రధాన లక్ష్యాలు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం, వచ్చే ఏడాది నుంచి నీటి నిల్వరేవంత్‌కు సిరిసిల్లలో ఒక ప్రత్యేక రాజకీయ లెక్క ఉంది. కేటీఆర్‌కు ఇది కేవలం ఎమ్మెల్యే నియోజకవర్గం కాదు. 2009, 2014, 2018, 2023 ఎన్నికల వరకు సిరిసిల్లలో కేటీఆర్ వరుస విజయాలు సాధించారు. అంటే సిరిసిల్లలో కేటీఆర్ అజేయుడు కాదనే పొలిటికల్ నరేటివ్ సృష్టించడం రేవంత్ ముఖ్య వ్యూహం కావచ్చు. రాజకీయాల్లో ప్రత్యర్థి బలహీనంగా ఉన్న చోట బలం చూపించడం పెద్ద విషయం కాదు. ప్రత్యర్థి బలమైన చోటికి వెళ్లి బలం చూపించడమే పెద్ద మెసేజ్ ఇస్తుంది. రేవంత్ సిరిసిల్ల ద్వారా అదే సందేశాన్ని ఇవ్వాలని చూస్తున్నారా? అనేది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్న. సిరిసిల్ల సభను కేవలం రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా చూడటం ఈ వ్యూహాన్ని చిన్నదిగా చూసినట్టే. రేవంత్ లక్ష్యం బీఆర్ఎస్ రాజకీయ మానసిక ఆధిక్యాన్ని సవాలు చేయడం కావచ్చు. కేటీఆర్ సిరిసిల్లలో గెలవడం ఒక ఎన్నికల ఫలితం. కానీ "కేటీఆర్ అంటే సిరిసిల్ల.. సిరిసిల్ల అంటే కేటీఆర్" అనే రాజకీయ ఇమేజ్‌ను మార్చడం మాత్రం చాలా పెద్ద రాజకీయ విజయం అవుతుంది. అందుకే సభకు వచ్చే జనసందోహం, రోడ్‌షోలో కనిపించే స్పందన, స్థానిక నేతల పాల్గొనడం, కేటీఆర్‌పై రేవంత్ చేసే రాజకీయ దాడి కంటే కూడా సిరిసిల్ల ప్రజల్లో కాంగ్రెస్‌కు పొలిటికల్ స్పేస్ ఎంత? అన్నదే కాంగ్రెస్‌కు ముఖ్యమైన కొలమానం. ఇక్కడ మరో కీలక అంశం ఉంది. సిరిసిల్ల సభను కాంగ్రెస్ ఒక నియోజకవర్గ కార్యక్రమంగా కాకుండా రాష్ట్రస్థాయి పవర్ షోగా మలచడానికి ప్రయత్నిస్తోంది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల రోడ్‌షోతో పాటు భారీ జన సమీకరణకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తోంది. అంటే "కేటీఆర్‌ను ఓడించగలమా?"×× అన్నదానికంటే ముందుగా.."కేటీఆర్ కోటలో కాంగ్రెస్ ఎంత పెద్ద రాజకీయ శక్తిగా కనిపించగలదు? అన్న ప్రశ్నకు సమాధానం చూపించాల్సిన వేదికగా సిరిసిల్లను మలుస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ వ్యూహం ఒక్కరోజులో పుట్టింది కాదు. సెప్టెంబర్ 5న నకిరేకల్ సభలోనే రేవంత్‌రెడ్డి సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్‌లను ప్రస్తావించారు. సిరిసిల్లలో కేటీఆర్‌ను, సిద్ధిపేటలో హరీశ్‌రావును, గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. సిరిసిల్లకు సెప్టెంబర్‌లో, సిద్ధిపేటకు అక్టోబర్‌లో వెళ్తానని చెప్పారు. అంటే సిరిసిల్ల ఒక టెస్ట్ కేసు. ఇక్కడ కాంగ్రెస్ నిర్వహించే సభకు వచ్చే స్పందన ఎలా ఉంటుంది? స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఎంతవరకు సమన్వయంతో పనిచేస్తుంది? కేటీఆర్‌కు వ్యతిరేకంగా ఉన్న స్థానిక అసంతృప్తిని కాంగ్రెస్ ఎంతవరకు రాజకీయంగా ఉపయోగించుకోగలదు? ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎంతవరకు కనెక్ట్ చేయగలదు? ఈ ప్రశ్నలకు సిరిసిల్లలో రేవంత్‌కు వచ్చే సమాధానం తర్వాతి అడుగులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రేవంత్ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ సభల ద్వారా మూడు రాజకీయ సందేశాలను పంపాలనుకుంటున్నారు. 1. బీఆర్ఎస్ కోటల్లోకీ కాంగ్రెస్ వస్తుంది, ఇది కేటీఆర్‌కు మాత్రమే కాదు.. బీఆర్ఎస్ కేడర్‌కు కూడా ఇచ్చే సందేశంగా చూడొచ్చు. 2. కాంగ్రెస్ కేవలం అధికారంలో ఉన్న పార్టీ కాదు.. ఎన్నికల మోడ్‌లో ఉన్న పార్టీ అని చెప్పడం అది పార్టీ కేడర్‌కు కూడా ఒక మెసేజ్ ఇస్తుంది. 3. బీఆర్ఎస్ పునరాగమనానికి అవకాశం లేదన్న నరేటివ్ సృష్టించడం. ఇక్కడే సిరిసిల్ల సభ మరింత ఆసక్తికరంగా మారింది. పైగా ఇప్పుడు ఏం చేస్తారన్నది ఆసక్తిగా మారింది. రేవంత్ "నేను నీ కోటలోకి వస్తున్నా" అనే రాజకీయ సందేశం ఇవ్వబోతుంటే.. కేటీఆర్ మాత్రం "వస్తున్నారు కదా.. మా ప్రశ్నలకు సమాధానం చెప్పండి" అంటూ చర్చను మరో ట్రాక్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. సెప్టెంబర్ 27న కేటీఆర్ రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలపై ఆధారాలు ముందు పెట్టాలని కోరారు. అక్కడితో ఆగలేదు. సిరిసిల్ల నేతన్నలకు కోట్ల రూపాయల బకాయిలు, యార్న్ సబ్సిడీ, నేతన్న బీమా, వీవింగ్ పార్క్, రైతు భరోసా, రుణమాఫీ తదితర అంశాలపై కూడా సీఎం సమాధానం చెప్పాలని కోరారు. అంటే ఇప్పుడు రేవంత్ ముందున్న రాజకీయ సవాలు కొంత మారింది. ఇక్కడే సెప్టెంబర్ 30 ప్రసంగం కీలకంగా మారనుంది. రేవంత్ కేవలం "కేటీఆర్ ఓడిపోతారు" అని మాట్లాడితే అది సాధారణ రాజకీయ విమర్శగా మిగిలిపోవచ్చు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వంలో నిధులన్నీ గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే వెళ్లాయి.. అభివృద్ధి అంటే ఈ మూడు నియోజకవర్గాలేనా అన్న ప్రశ్న ఎదురైంది. అలాంటి పరిస్తితుల్లో రేవంత్ అక్కడికెళ్లి స్థానికులకు కొత్తగా ఏం హామీలివ్వగలరు. కానీ సిరిసిల్లకు సంబంధించిన స్పష్టమైన లెక్కలు చెబితే? ఎన్ని పనులు చేశాం? ఎన్ని నిధులు ఇచ్చాం?ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశాం? నేతన్నలకు ప్రభుత్వం ఏం చేసింది? రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నాం? ఇలా సిరిసిల్లకే ప్రత్యేకమైన లెక్కలతో మాట్లాడితే సభకు వేరే రాజకీయ బలం వస్తుంది. అందుకే రేవంత్ ప్రసంగంలోని రాజకీయ పంచ్‌లపై మాత్రమే కాదు.. ఆయన చెప్పబోయే సిరిసిల్ల స్పెసిఫిక్ డేటాపైనా ఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఇది బహుశా మొత్తం వ్యూహంలో అత్యంత ముఖ్యమైన అంశం. ఈ మూడు నియోజకవర్గాలు ఒకే రాజకీయ కుటుంబం, ఒకే పార్టీ అగ్రనాయకత్వంతో బలంగా అనుసంధానమై ఉన్నాయి. అందుకే రేవంత్ ఈ మూడు ప్రాంతాల్లో వరుసగా రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తే అది కేవలం నియోజకవర్గాల పర్యటన కాదు. బీఆర్ఎస్ రాజకీయ కేంద్రాల చుట్టూ కాంగ్రెస్ తన రాజకీయ కథనాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాజకీయ చర్చలో ప్రధాన ప్రశ్న "కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?" అని రేవంత్ సిరిసిల్ల–సిద్ధిపేట వ్యూహం ఆ చర్చను మరో ప్రశ్నవైపు తిప్పాలనుకుంటున్నారు. "2028లో బీఆర్ఎస్ తిరిగి వస్తుందా?" లేదా "కాంగ్రెస్ బీఆర్ఎస్ బలమైన కోటలను కూడా బద్దలు కొట్టగలదా?" ఇది కాంగ్రెస్‌కు అనుకూలమైన చర్చగా మారుతుందా, బీఆర్ఎస్‌కు రాజకీయంగా ఉపయోగపడుతుందా అన్నది భవిష్యత్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. రెండు పార్టీల మధ్య 2028 పోటీకి దేఖ్ లేంగే నినాదం మాత్రం మొదలైంది. ఈ ప్రశ్నకు సమాధానం ఈ వరుస సమావేశాలు చేప్తాయి.. వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేసిన నియోజకవర్గాల్లో రేవంత్ స్థానికంగా ఎంత బల ప్రదర్శన చేయగలరు. వాటి ప్రభావంతో ఆయా నియోజకవర్గాల్లో బీఆరెస్ స్థైర్యాన్ని దెబ్బతీయగలరా. భారీ జనసమీకరణ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని నింపగలరా అనేది ఈ సభల విజయాపజయాలు నిర్ణయించనుంది. మొత్తానికి దూకుడుకు మారు పేరైన రేవంత్ రాజకీయ వ్యూహాలు ఈ కొత్త దూకుడుతో ఏం చేస్తారో చూడాలి.

## అధికారంలో లేకున్నా తగ్గని జోరు..

-మొదటిపేజీ తరువాయి

అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024–25) పార్టీకి రూ.15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెరగడం గమనార్హం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపారవేత్తల నుంచి భారీగా విరాళాలు అందుతాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా ఇంకా బలంగానే ఉందని సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో బీఆర్ఎస్‌కు నిధులు పెరగడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.




## కోటి వ్యూస్‌తో బిజినెస్ సర్కిల్స్‌లో క్రేజ్ పెంచేసిన సత్యదేవ్ "సమవర్తి" సినిమా టీజర్

వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్. ఆయన హీరోగా "సమవర్తి" అనే ఇంట్రెస్టింగ్ సినిమాలో నటిస్తున్నారు. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న 16వ చిత్రమిది. "సమవర్తి" సినిమాను రుద్ర పిక్చర్స్ బ్యానర్ ఢ పంచభూత ప్రొడక్షన్స్, స్ పై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్. వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.
రీసెంట్ గా రిలీజ్ చేసిన "సమవర్తి" టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ టీజర్ కు ఇప్పటిదాకా కోటికి పైగా డిజిటల్ వ్యూస్ దక్కాయి. "సమవర్తి" టీజర్ బిజినెస్ సర్కిల్స్ లో మూవీపై క్రేజ్ పెంచేసింది. ఈ సినిమాకు భారీ స్థాయిలో బిజినెస్ ఎంక్వైరీస్ జరుగుతున్నాయి. టీజర్ లో పరిచయం చేసిన "సమవర్తి" ప్రపంచం ప్రతి ఒక్కరినీ మెస్మరైజ్ చేస్తోంది. సత్యదేవ్ కెరీర్ లో ఇదొక స్పెషల్ మూవీ అవుతుందనే అంచనాలు టీజర్ తోనే ఏర్పడ్డాయి. మేకర్స్ ఈ చిత్రాన్ని ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరిన్ని ఎగ్జైటింగ్ అప్డేట్స్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు "సమవర్తి" టీమ్ సన్నద్ధమవుతోంది. నటీనటులు - సత్యదేవ్, శ్రీకాంత్, దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్, తదితరులు

## తేజ సజ్జ హోస్ట్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'ది ట్రైటర్స్'.. ఆసక్తికరంగా ప్రోమో!

అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రముఖ ఇంటర్నేషనల్ రియాలిటీ గేమ్ షో 'ది ట్రైటర్స్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా టాలెంటెడ్ యంగ్ హీరో తేజ సజ్జ రియాలిటీ షో హోస్ట్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ మేరకు ప్రైమ్ వీడియో సంస్థ అధికారిక ప్రకటనతో పాటు ఒక ఆసక్తికరమైన ప్రోమోను కూడా విడుదల చేసింది. ఈ హై-వోల్టేజ్ గేమ్ షో పూర్తిగా మోసాలు, వ్యూహాలు, రహస్య కూటములు మరియు ఊహించని మలుపుల ఆధారంగా సాగుతుంది. ఇందులో కొందరు కంటెస్టెంట్స్ ఇన్నోసెంట్స్‌గా ఉంటే, మరికొందరు ట్రైటర్స్‌గా వ్యవహరిస్తారు. ట్రైటర్స్ ఎవరనేది కనిపెట్టడానికి ఇన్నోసెంట్స్ చేసే ప్రయత్నాలు, మధ్యలో జరిగే ఉత్కంఠభరితమైన డ్రామా ప్రేక్షకులను ఎంతగానో అలరించనుంది. ఈ షో అక్టోబర్ 15 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది.



## పులిలా వచ్చిన ఎన్టీఆర్.. చిత్రబృందం ఏర్పాట్లు అదుర్స్



ఫహాద్ ఫాజిల్ హీరోగా రానున్న చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. శశాంక్ యేలేటి దర్శకత్వం వహించారు. సారా పాలేకర్, సౌరభ్ సచ్దేవా కీలక పాత్రల్లో నటించారు. ఎస్.ఎస్.రాజమౌళి, కార్తికేయ నిర్మాణ భాగస్వామ్యంతో రూపొందించారు. ఈ సినిమా అక్టోబర్ 2న తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంబంధించిన ప్రీరిలీజ్ ఈవెంట్ ఈ రోజు ( మంగళవారం)హైదరాబాద్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ హాజరయ్యారు. చాలా కాలం తర్వాత రావడంతో చిత్ర బృంద వినూత్నంగా ఏర్పాట్లు చేసింది. స్క్రీన్‌పై 'యమదొంగ' సీన్‌ని రీక్రియేట్ చేసింది. ఒక్కసారిగా అలా ఎన్టీఆర్ రావడంతో ఈవెంట్‌లో ఎన్టీఆర్.. ఎన్టీఆర్ అంటూ అభిమానులు అంతా మార్మోగేలా అరిచారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది.

## ఏఐపై రాజమౌళి క్లారిటీ.. ఇకపై సినిమా అలా ఉండదట!



నేటి ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం రోజురోజుకీ విస్తరిస్తోంది. ముఖ్యంగా ఏఐతో రూపొందిస్తున్న వీడియోలు, పోస్టర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. సినిమా రంగంలోనూ ఏఐ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో.. దీనిపై అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఏఐ గంటల్లో, నిమిషాల్లో పూర్తి చేస్తోంది

జార్జియా యూనివర్సిటీ విద్యార్థులతో మాట్లాడిన రాజమౌళి.. సినిమా రంగంలో ఏఐ వినియోగం, దాని ప్రభావం గురించి వివరించారు. 'ఏఐ భవిష్యత్తు గమనం ఎలా ఉంటుందో ఊహించడం చాలా కష్టం. సాంకేతికత, దాని వినియోగాలు వేగంగా విస్తరిస్తున్నాయి. అయితే ఒక ప్రాజెక్ట్‌కు సంబంధించి పరిశోధన, అభివృద్ధి వంటి ప్రాథమిక పనులకు ఏఐ అద్భుతమైన సాధనం. గతంలో వారాలు, నెలలు పట్టే పనులను ఇప్పుడు ఏఐ గంటల్లో, నిమిషాల్లో పూర్తి చేస్తోంది' అని అన్నారు. ఇకపై సినిమా చాలా తొందరగా పూర్తిచేసేందుకు అవకాశముందన్నారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తాము ప్రాథమిక సమాచారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఏఐని సహాయక సాధనంగా మాత్రమే ఉపయోగిస్తున్నామని రాజమౌళి తెలిపారు. డిజిటల్ కంటెంట్, సినిమా నిర్మాణంలో ఏఐపై ఆధారపడటం లేదని స్పష్టం చేశారు. ఇక మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి చిత్రంలో కీలక సన్నివేశాలను మోషన్ క్యాప్చర్ సాంకేతికతతో ఇప్పటికే చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ సింహభాగం పూర్తయినట్లు సమాచారం. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాను 50 భాషల్లోకి అనువదించి, 120 దేశాల్లో విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## విడుదలకు ముందే షాక్.. ఆన్‌లైన్‌లో 'తెల్లకాగితం' సినిమా కంటెంట్ లీక్!



అక్టోబర్ 2న అట్టహాసంగా థియేటర్లలో విడుదల కావాల్సిన టాలీవుడ్ సినిమా 'తెల్లకాగితం' చిత్ర యూనిట్‌కు భారీ షాక్ తగిలింది. సినిమా విడుదలకు కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉండగా.. ఈ చిత్రానికి సంబంధించిన కీలకమైన కంటెంట్ ఆన్‌లైన్‌లో లీక్ కావడం సినీ వర్గాల్లో కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామంతో చిత్ర నిర్మాతతో పాటు టెక్నీషియన్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే ఈ వ్యవహారంపై స్పందించిన 'తెల్లకాగితం' చిత్ర యూనిట్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. సినిమాకు సంబంధించిన లీకైన కంటెంట్‌ను ఎవరూ డౌన్‌లోడ్ చేయవద్దని, సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని మరియు ఇతరులకు సర్క్యులేట్ చేయవద్దని ప్రేక్షకులను హృదయపూర్వకంగా కోరింది. మా చిత్రం 'తెల్లకాగితం'కు సంబంధించిన కంటెంట్ అనుమతి లేకుండా ప్రచారం చేయబడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ సినిమా కంటెంట్‌ను చట్టపరంగా లీక్ చేయడాన్ని, షేర్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512